TGTEL/26/A4985

# ఆదాబ్ సైబరాబాద్

ADAAB CYBERABAD

ఎడిటర్ శివ కుమార్ బిఎస్ | సంపుటి : 1 సంచిక : 25 | గురువారం, జూలై 09, 2026, | పేజీలు - 4 | వెల: 5/-

తెలంగాణలో పెట్టుబడులకు

## కెనడా ఆసక్తి.



**హైదరాబాద్, జులై 8 :** కెనడా హైకమిషనర్ క్రిస్ కూటర్‌తో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి (బుధవారం) సమావేశం అయ్యారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై చర్చించారు. సీఎం నేతృత్వంలోని తెలంగాణ బృందం కెనడాలో పర్యటించాలని ప్రతినిధులు ఆహ్వానం పలికారు. తెలంగాణ గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సమ్మిట్‌కు కెనడా కంపెనీలకు సీఎం ఆహ్వానం పలికారు. తెలంగాణలో పెట్టుబడులు పెంచేందుకు కెనడా ప్రతినిధులు ఆసక్తి చూపించారు. మూసీ రివర్‌ఫ్రంట్, మెట్రో విస్తరణ, ఫ్యూచర్ సిటీపై కెనడా ప్రతినిధులతో సీఎం కీలక చర్చలు జరిపారు. హరిత ఆర్థిక వ్యవస్థ, సౌర విద్యుత్ రంగాల్లో కెనడా సహకారం కోరారు సీఎం. హైదరాబాద్‌లో కెనడా యూనివర్సిటీల మల్టీ-క్యాంపస్ ఏర్పాటు ప్రతిపాదన చేశారు. ఐటీ, లైఫ్ సైన్సెస్, డిఫెన్స్, ఏరోస్పేస్‌లో తెలంగాణ పురోగతిని ముఖ్యమంత్రి వివరించారు. , పట్టణాభివృద్ధి, డిఫెన్స్ రంగాల్లో కెనడా ట్రేడ్ డెలిగేషన్ త్వరలో తెలంగాణకు రానుందని వివరించారు. తెలంగాణ అభివృద్ధికి అన్నివిధాలా సహకరిస్తామని కెనడా ప్రతినిధులు హామీ ఇచ్చారు. సీఎం రేవంత్‌రెడ్డిని అంతర్జాతీయ ప్రతినిధులు కలిశారు. థామస్ ఫ్రోలిక్, దక్షిణాఫ్రికా పార్లమెంట్ సభ్యుడు, సెంథిల్ తొండమాన్, సిలోన్ వర్కర్స్ కాంగ్రెస్ అధ్యక్షుడు( శ్రీలంక) సీఎంని కలిసిన వారిలో ఉన్నారు.

తెలంగాణపై ప్రేమ ఉంటే గోదావరి బెల్ట్ కోల్‌బ్లాక్‌లు

## సింగరేణికి కేటాయించాలి

- తాడిచెర్ల-2 బొగ్గు గనులను వేలం లేకుండానే సింగరేణి సంస్థకు కేటాయించిన కేంద్రం
- అనుమతి ఇవ్వడం సంతోషకరమని వెల్లడించిన ఉపముఖ్యమంత్రి
- గోదావరి బెల్ట్ కోల్ బ్లాక్‌లను వేలం లేకుండా సింగరేణికి ఇవ్వాలని విజ్ఞప్తి



**హైదరాబాద్ :** సింగరేణికి తాడిచర్ల-2 కేటాయింపు సంతోషకరమని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు. వాస్తవాలను మరుగునపరిచి తప్పుదోవ పట్టించడం సరికాదన్నారు. 2013లో సింగరేణికి కేంద్ర ప్రభుత్వం లేఖ రాసిందని గుర్తు చేశారు. యూపీఏ హయాంలోనే తాడిచర్ల-2ను సింగరేణికి కేంద్రం కేటాయించిందని వెల్లడించారు. తాడిచెర్ల-2 బొగ్గు గనులను వేలం లేకుండానే సింగరేణి సంస్థకు కేటాయించినట్లు కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి ప్రకటించిన నేపథ్యంలో భట్టి విక్రమార్క ఈ విధంగా వ్యాఖ్యానించారు. ఇప్పటివరకు పెండింగ్‌లోనే : గిరిజన ప్రాంతాల్లోని బొగ్గును ప్రభుత్వ సంస్థలు తప్ప మరొకరు చేయకూడదని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. సింగరేణి అవసరాల దృష్ట్యా కేంద్రానికి లేఖ రాస్తే కేంద్రం కేటాయించిందని చెప్పుకొచ్చారు. గతంలోనే కేటాయిస్తే 2013 నుంచి ఇప్పటివరకు పెండింగ్?లో పెట్టారని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. బ్లాక్ కేటాయింపు జరిగిందని అయితే మైనింగ్ లీజు కోసం అనుమతి ఇవ్వలేదని తెలిపారు. కొత్త చట్టం ప్రకారం తాడిచర్ల-2 సింగరేణికి ఇవ్వబోమని ఆయన అన్నారు. యాక్టు రావడానికి ముందే సింగరేణికి తాడిచర్ల-2 కేటాయించారని తెలిపారు. ప్రధానిని, కేంద్రమంత్రులను కలిసి వాస్తవాలను వారి ముందుంచామన్నారు. మైనింగ్ లీజు పెండింగ్ పెట్టడం వల్ల సింగరేణికి నష్టమని వివరించామని చెప్పారు. గోదావరి బెల్ట్ కోల్ బ్లాక్‌లను వేలం లేకుండా సింగరేణికి ఇవ్వాలని కిషన్‌రెడ్డిని కోరామన్నారు. వేలం లేకుండా ఇస్తే కొత్త బ్లాక్‌లు కేటాయించినట్లు అవుతుందని తెలిపారు. బ్లాక్-3లో మైనింగ్ చేయడానికి వీలులేదు : 2022లో గిరిజన ప్రాంతంలో వేలం వేసి ప్రైవేటుకు అప్పగించారని ప్రస్తావించారు. గిరిజన ప్రాంతంలో మైనింగ్ ప్రక్రియను గిరిజబ్లాక్‌లు కేటాయించినట్లు అవుతుందని తెలిపారు. బ్లాక్-3లో నులు లేదా ప్రభుత్వ సంస్థలు మాత్రమే చేయాలనేది చట్టమని గుర్తు చేశారు. 2022లో కోయగూడెం బ్లాక్-3 వేలం వేసి ప్రైవేటు సంస్థకు అప్పగించారని అన్నారు. నాటి నుంచి బ్లాక్-3లో మైనింగ్ వీలులేదన్నారు. ఈ నేపథ్యంలో ఇది పెండింగ్‌లో ఉందన్నారు.

హాస్టళ్లు, గురుకులాల మెస్ ఛార్జీల పెంపునకు

## ఏపీ ప్రభుత్వం నిర్ణయం



**అమరావతి, జులై 8 :** హాస్టళ్లు, గురు కులాల మెస్ ఛార్జీలను పెంచాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. సంక్షేమ శాఖల మంత్రుల తో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సచివాలయం లో (బుధవారం) సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ క్రమంలో పలు కీలక అంశాలపై సీఎం దిశానిర్దేశం చేశారు. ప్రస్తుతం ఇస్తున్న ఛార్జీలపై 10 శాతం పెంచుతూ నిర్ణయం తీసు కున్నామని సీఎం పేర్కొన్నారు. ఎంజేపీ స్కూళ్ల శాశ్వత భవనాలకు రూ.500 కోట్ల మంజూ రుకు ముఖ్యమంత్రి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. హాస్టళ్లు, గురుకులాల్లో అన్ని రకాల మౌలిక సదుపాయలు కల్పించాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. మెస్ ఛార్జీల పెంపునపై మంత్రి సవిత హర్షం..మెస్ ఛార్జీల పెంపునపై మంత్రి సవిత హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు తెలిపారు. మెస్ ఛార్జీల పెంపుతో విద్యార్థులకు మరింత నాణ్యమైన పౌష్టికాహారం అందించవచ్చని తెలిపారు. బీసీ హాస్టళ్లు, గురుకులాల్లో విద్యార్థులకు సొంతిళ్లు మాదిరిగా సౌకర్యాలు కల్పిస్తున్నామని మంత్రి సవిత పేర్కొన్నారు.

ఆ ఒప్పందం బయటపెడితే

## రాజీనామాకు సిద్ధం




**హైదరాబాద్, జులై 8:** కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నెగిటివ్ మైండ్ సెట్‌తో ఉన్నారని మాజీ మంత్రి హరీశ్ రావు వ్యాఖ్యానించారు. ఈరోజు(బుధవారం) మీడియాతో మాట్లాడుతూ.. సీఎం, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిపై విరుచుకుపడ్డారు. కన్నెపల్లి మోటార్లు ఆన్ చేయమంటే ఎన్‌డీఎస్‌ఏ సాకు చెబుతున్నారని.. మరి సమ్మక్క బ్యారేజీ మోటార్లు ఎందుకు ఆన్ చేయడం లేదని ప్రశ్నించారు. ఈ నిమిషానికి సమ్మక్క బ్యారేజీ దగ్గర లక్ష క్యూసెక్కుల ప్రవాహం ఉందని చెప్పుకొచ్చారు. గోదావరి నీళ్లు తీసుకోవాలన్న కనీస సోయి లేదని విరుచుకుపడ్డారు. చెరువులు నింపుకునే అవకాశం ఉన్నా.. నింపడం లేదన్నారు. వరంగల్ జిల్లాలో 90 శాతం చెరువులు ఎండిపోయాయని, దేవాదుల మోటార్లు పూర్తిస్థాయిలో నడపడం లేదని తెలిపారు. మోటార్లు ఆన్ చేయకుండా.. నీళ్లను దిగువకు వదులుతున్నారని అన్నారు. గురుదక్షిణగా తెలంగాణ నీటిని ఏపీకి వదులుతున్నారని ఆరోపించారు. అబద్ధాల్లో రేవంత్‌ను మించినవారు లేరు..కాంగ్రెస్‌ది నేరపూరిత నిర్లక్ష్యమని మాజీ మంత్రి విమర్శలు గుప్పించారు. నీళ్లు ఉండి కూడా లిఫ్ట్ చేయకపోవడం క్రిమినల్ నెగ్లిజెన్స్ అంటూ వ్యాఖ్యానించారు. క్రిమినల్ నెగ్లిజెన్స్‌కు పాల్పడిన రేవంత్, ఉత్తమ్‌ను ఉరితీసినా తప్పులేదన్నారు. అబద్ధానికి ప్యాంటు షర్ట్ వేస్తే సీఎం రేవంత్ అని.. అబద్ధాల్లో ఆయనను మించినవారు లేరంటూ దుయ్యబట్టారు.

జులై 20 నుంచి బల్కంపేట ఎల్లమ్మ వార్షిక

## కళ్యాణోత్సవాలు



**హైదరాబాద్, జులై 08:** నగరంలోని బల్కంపేట ఎల్లమ్మ బోనాల ఉత్సవాలకు సర్వం సిద్ధం చేయాలని అధికారులను దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఆదేశించారు. బల్కంపేట ఎల్లమ్మ దర్శనం అష్టాదశ శక్తిపీఠాల దర్శనంతో సమానమని భక్తుల విశ్వాసం అని పేర్కొన్నారు. బుధవారం హైదరాబాద్‌లో బోనాల జాతర, కళ్యాణోత్సవ పోస్టర్లను మంత్రి కొండా సురేఖ ఆవిష్కరించారు. వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. జులై 20 నుంచి 22 వరకు ఎల్లమ్మ అమ్మవారి వార్షిక కళ్యాణోత్సవాలు జరుగుతాయని వివరించారు. జులై 20 సాయంత్రం ఎదుర్కోలు ఉత్సవంతో ఈ వేడుకలు ప్రారంభమవుతాయని తెలిపారు. జులై 21న వైభవంగా ఎల్లమ్మ అమ్మవారి కళ్యాణోత్సవం జరుగుతుందని మంత్రి కొండా సురేఖ చెప్పారు. జులై 22న సాయంత్రం ఘనంగా రథోత్సవం నిర్వహిస్తారని పేర్కొన్నారు. ఈ ఉత్సవాలకు లక్షలాది మంది భక్తులు తరలివస్తారన్నారు. ఈ నేపథ్యంలో అన్ని శాఖలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సమన్వయంతో పనిచేయాలని అధికారులు, సిబ్బందిని మంత్రి ఆదేశించారు. వర్షాకాలం నేపథ్యంలో విద్యుత్ సేవలు, భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు స్పష్టం చేశారు సురేఖ. పోలీసులతో పటిష్ఠ బందోబస్తు ఏర్పాటుచేయాలని అన్నారు. ట్రాఫిక్ మళ్లింపునకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలనీ సూచించారు.

ధాన్యం కొనుగోళ్లలో కేంద్రంపై

## దుష్ప్రచారం చేస్తున్నారు.



**ఢిల్లీ, జులై 8:** ధాన్యం కొనుగోళ్లలో కేంద్రంపై సీఎం రేవంత్‌రెడ్డి సర్కార్ దుష్ప్రచారం చేస్తోం దని కిషన్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 53 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడానికి కేంద్రం అంగీకారం తెలిపిందని పేర్కొన్నారు. కానీ రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ధాన్యం కొనుగోలులో విఫలమైందని ధ్వజమెత్తారు. బుధవారం కేంద్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషిని తెలంగాణ బీజేపీ నేతలు ఢిల్లీలో కలిశారు. ధాన్యం కొనుగోళ్లు, బియ్యం సేకరణ అంశాలపై కేంద్రమంత్రికి బీజేపీ నేతలు విజ్ఞాపనపత్రం అందజేశారు. ఈ సమావేశంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, ఎంపీ రఘునందన్ రావు, ఎమ్మెల్యేలు వెంకట రమణారెడ్డి, పాయల శంకర్, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, తెలంగాణ బీజేపీ కిసాన్ మోర్చా నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడారు. ఆ బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉంది.ాము చేపట్టిన రైతు గోస ఉద్యమం తర్వాత ధాన్యం కొనుగోలులో రాష్ట్ర ప్రభుత్వం వేగవంతం చేసిందని కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించా రు. రైస్ మిల్లుల్లో మిల్లింగ్ వేగవంతం చేసి ఖీజ×కి బియ్యాన్ని పంపాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందని తెలిపారు. ధాన్యం కొనుగోలు, మిల్లింగ్‌లో సరైన విధ ంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేయాలని సూచించారు. ఖరీఫ్ 2024-25లో 36 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు కేంద్రం అంగీకరిస్తే ఈరోజు వరకు 13 నుంచి 14 శాతం బియ్యం కూడా ఎందుకు పంపలేదని ప్రశ్నించారు. 2024-26 ఖరీఫ్ సీజన్‌లోని బియ్యం ఇంకా చేరలేదని కిషన్‌రెడ్డి ప్రస్తావించారు. బీఆర్ఎస్ హయాంలో కూడా ఇదేవిధంగా వ్యవహరించారని చెప్పుకొచ్చారు. ధాన్యం కొనుగోళ్ల కోసం చీజణజ ద్వారా రాష్ట్రాలకు కేంద్రం రుణాలు ఇస్తోందని వివరించారు. 2024-26లో రూ.37 వేల కోట్లు రాష్ట్రానికి రుణాలు ఇచ్చామని వెల్లడించారు. 2026-27లో కూడా సుమారు రూ.23 వేల కోట్లు రుణాలు ఇచ్చామని తెలిపారు.

యూజీసీ-నెట్ అక్రమాలపై కేంద్రంపై

## రాహుల్ ధ్వజం

**న్యూ ఢిల్లీ :** కేంద్ర ప్రభుత్వ తీరుపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. యూజీసీ- నెట్ పరీక్షలో అవకతవకలు జరిగాయంటూ వస్తున్న ఆరోపణలపై కేంద్రా న్ని తీవ్రంగా విమర్శించారు. లక్షలాది మంది విద్యార్థులు రాత్రింబవళ్లు కష్టపడ్డ దానికి ఫలితం లేకుండా పోతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇంత జరిగినా కేంద్రం కళ్లు మూసుకుని హాయిగా నిద్రపోతోందని మండిపడ్డారు. 2026 జూన్‌లో ఎన్‌టీఏ నిర్వహించిన యూజీసీ-నెట్ పరీక్షపై హరియాణాలోని రోహ్‌తక్‌లో విద్యార్థి నాయకులు తీవ్రమైన ఆరోపణలు చేశారని పేర్కొన్న ఒక మీడియా నివేదిక స్క్రీన్‌షాట్‌ను ఆయన పంచుకున్నారు. గత వారం జరిగిన యూజీసీ- నెట్ పరీక్షకు సంబంధించి వెలుగులోకి వచ్చిన తీవ్రమైన ఆరోపణలు పూర్తిగా విచారం కలిగిస్తున్నాయని పేర్కొన్నారు. నీట్ పేపర్ లీక్ అయిన కొద్ది వారాలకే, యూజీసీ- నెట్ పరీక్షకు ముందు 100 పేజీల పీడీఎఫ్ కాపీ ఒకటి పంపిణీ ఆరోపించారు.

ప్రపంచ బ్యాంక్ గుర్తింపు కేసీఆర్ పరిపాలనా

## దక్షతకు నిదర్శనం



**హైదరాబాద్ :** తెలంగాణను 'ఎగువ మధ్య ఆదాయ' ఆర్థిక వ్యవస్థగా ప్రపంచ బ్యాంక్ గుర్తించడం బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దార్శనిక నాయకత్వానికి, పరిపాలనా దక్షతకు దక్కిన అంతర్జాతీయ స్థాయి గుర్తింపు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. వరల్డ్ బ్యాంక్ తాజా గుర్తింపును కేటీఆర్ ప్రస్తావిస్తూ.. 2025-26 ఆర్థిక సంవత్సరానికిగాను 5,407 అమెరికన్ డాలర్ల తలసరి ఆదాయంతో తెలంగాణ ప్రపంచ బ్యాంక్ ఎగువ మధ్య-ఆదాయ కేటగిరీలో చేరిందని, ఈ మైలురాయిని సాధించిన ఐదు భారతీయ రాష్ట్రాల్లో ఒకటిగా నిలిచిందని తెలిపారు. కేసీఆర్ నాయకత్వంలో గత దశాబ్ద కాలంలో తెలంగాణ సాధించిన అసాధారణ ఆర్థిక పరివర్తనకు ఈ విశేష విజయమే అద్దం పడుతోందని అన్నారు. తెలంగాణ ఆర్థిక పరివర్తనను ప్రపంచ బ్యాంకు సైతం ధృవీకరించడం కేవలం ఒక గణాంక విజయం మాత్రమే కాదని, కేసీఆర్ దార్శనికత, నిబద్ధత, పాలనా నమూనాకు దక్కిన అంతర్జాతీయ గుర్తింపు అని కేటీఆర్ స్పష్టం చేశారు. రాష్ట్ర ఆవిర్భావానికి ముందు దశాబ్దాల తరబడి నిర్లక్ష్యానికి గురైన తెలంగాణ, కేవలం పదేళ్ల వ్యవధిలోనే తన ఆర్థిక తలరాతను తిరగరాసుకుని భారతదేశంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న, సంపన్న రాష్ట్రాల్లో ఒకటిగా అవతరించిందని కేటీఆర్ గుర్తు చేశారు.

# గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలు ఎప్పుడు పెంచుతారు

- ప్రభుత్వం సమాధానం చెప్పాలి టంగుటూరి నరసింహారెడ్డి డిమాండ్
- గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో
- రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి
- బుద్దుల జంగయ్య ఆరోపణ




**ఆదాబ్ సైబరాబాద్ షాద్ నగర్ :** తెలంగాణ గ్రామ పంచాయతీ కార్మికుల వేతనాలు పెంచకుండా రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరితో వ్యవహరిస్తుందని ఇది సరైనది కాదని తెలంగాణ గ్రామ పంచాయతి వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు టం గు టూరి నరసింహారెడ్డి విమర్శించారు ఈ సందర్భంగా తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ కొందుర్గు మండల ఎం పీడీవో ఆఫీస్ ముందు జరిగిన ధర్నాకు ఆయన ముఖ్యదిగా విచ్చేసి మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి గారు కార్మికులకు కేటగిరీల వారిగా వేతనాలు పెంచడం జరిగింది కానీ గ్రామపంచాయతీ కార్మికుల గురించి వాళ్ల వేతనాల గురించి మాట్లాడకపోవడం విడ్డూరంగా ఉందని ఆయన ఎదవ చేశారు నేడు తెలంగాణలో గ్రామప ంచాయతీ కార్మికులు శ్రమ దోపిడీకి గురవుతున్నారని గత బిఆర్ఎస్ ప్రభుత్వం పై పోరాడితే 9500 వరకు పెంచడం జరిగిందని కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత గ్రామపంచాయతీ కార్మికులకు ఒక్క రూపాయి కూడా పెంచకపోవడం కారణమేమిటో సమాధానం చెప్పాలని ఆయన రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని అడిగారు గ్రామపంచాయతీ కార్మికులుగా పనిచేస్తున్నది ఎస్సీ ఎస్టీ బలహీన వర్గాలు మాత్రమే నేడు గ్రామాలు శుభ్రంగా ఉన్నాయంటే అది గ్రామపంచాయతీ కార్మికుల శ్రమ వారి శ్రమకు తగ్గ కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని అలాగే ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని సీఎస్ ఈఎస్ఐ కల్పించాలని డిమాండ్ చేశారు ఈ ధర్నా కార్యక్రమానికి మరో ముఖ్య అతిథి తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం బికె ఎం యు జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్దుల జంగయ్య విచ్చేసి మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తుందని మండిపడ్డారు నేడు గ్రామపంచాయతీ కార్యదర్శులు సర్పంచులు చోటామోటా లీడర్స్ అందరూ పంచాయతీ కార్మికులపై జలుమ చలాయిస్తున్నారని ఇది సరైన పద్ధతి కాదు అని ఆయన అధికారుల దృష్టికి తీసుకువచ్చారు పంచాయతీ కార్మికులకు సబ్బులు లేవు నూనెలు లేవు డ్రస్సులు చేతి బ్లౌజులు బూట్లు లాంటి సౌకర్యాలు ఏం లేకుండా వాళ్లు పనులు చేస్తున్నారు వారు అనారోగ్యానికి గురి అయితే ఎవరు బాధ్యులు అని ఆయన అధికారులను ప్రశ్నించారు వెంటనే పై సౌకర్యాలు అన్నీ కూడా వారికి కల్పించాలని లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ఆయన

డిమాండ్ చేశారు పలు డిమాండ్లతో కూడిన విన్నతి పత్రాన్ని సూపరిండెంట్ ఇన్చార్జి ఎంపీఓ గారికి ఇవ్వడం జరిగింది

ఈ కార్యక్రమంలో బి కే ఎం యు జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్ధుల జంగయ్య

జి పి వర్కర్స్ యూనియన్ మండలగౌరవ అధ్యక్షులు

జి యాదయ్య మండల అధ్యక్షుడు బి యాదయ్య ప్రధాన కార్యదర్శి పామిడి జంగయ్య కార్యదర్శి కార్యనిర్వాహక అధ్యక్షులు చీరాములు ప్రచార కార్యదర్శి సి జంగయ్య ఉపాధ్యక్షులు రాములు సహాయ కార్యదర్శి ఎం శ్రీను కార్యవర్గ సభ్యులు ఎం రమేష్ సి యాదయ్య రఫీ సత్తయ్య పద్మమ్మ

బి రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# మ్యారీ గోల్డ్ మండి రెస్టారెంట్‌లో మండిలో జిల్ల పురుగు.. వినియోగదారుల ఆవేదన

**– ప్రజల ప్రాణాలతో ఆటలు**




**ఆదాబ్ సైబరాబాద్, శంకర్ పల్లి :** శంకర్‌పల్లి మండల పరిధిలోని భుల్కాపూర్ గ్రామ శివారులో ఉన్న మ్యారీ గోల్డ్ మండి రెస్టారెంట్‌లో వడ్డించిన మండి ఆహారంలో జిల్ల పురుగు కనిపించిందని ఇద్దరు వినియో గదారులు ఆరోపించారు. మంగళవారం సాయంత్రం మండి తినేందుకు రెస్టారెంట్‌కు వెళ్లిన వారు భోజనం చేస్తున్న సమయంలో ఆహారంలో పురుగు కనిపించడంతో ఒక్కసారిగా ఆందోళనకు గురయ్యారు. ఆహార నాణ్యతపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేసిన వారు, సంబంధిత ఆహార భద్రత అధికారులు వెంటనే రెస్టారెంట్‌లో తనిఖీలు నిర్వహించి, నిబంధనలు ఉల్లంఘించినట్లయితే తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ ఘటనపై అధికారుల స్పందన తెలియాల్సి ఉంది.

# మోకిల తండాలో విషాదం..




- ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతుల సమయంలో కరెంట్ షాక్‌తో కార్మికుడు మృతి

**ఆదాబ్ సైబరాబాద్, శంకర్ పల్లి :** మోకిల పోలీస్ స్టేషన్ పరిధిలోని మోకిల తండాలో బుధవారం విషాద ఘటన చోటుచేసుకుంది. ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతుల పనులు నిర్వహిస్తున్న సమయంలో ఓ కార్మికుడు ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందాడు. మృతుడు చంపాయ్ లేయంగి (తండ్రి: సాము లేయంగి), ఝార్ఖండ్ రాష్ట్రానికి చెందినవాడని పోలీసులు తెలిపారు. ఆయనకు వివాహం కాగా, 12 సంవత్సరాల కుమారుడు ఉన్నాడు. ప్రమాదం జరిగిన వెంటనే సహచరులు చికిత్స నిమిత్తం ఆయనను కాంటినెంటల్ ఆసుపత్రికి తరలించారు. అయితే, పరీక్షించిన వైద్యులు అప్పటికే ఆయన మృతి చెందినట్లు నిర్ధారించారు. ఈ ఘటనపై మృతుడి బావమరిది సిది హోయిబురు (తండ్రి: గోవిడు హోయిబురు), ఝార్ఖండ్ వాసి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు మోకిల ఎస్సై సురేష్ గౌడ్ తెలిపారు. ప్రమాదానికి గల పూర్తి కారణాలపై పోలీసులు విచారణ కొనసాగిస్తున్నారు.

# పేదల ఆహార భద్రతపై దెబ్బ కొట్టే సవరణలను కేంద్రం వెంటనే ఉపసంహరించుకోవాలి

- జాతీయ ఆహార భద్రతా చట్టాన్ని బలహీనపరిచే కుట్రలను అడ్డుకుంటాం
- ఎన్పి ఆర్డి జిల్లా అధ్యక్షుడు ఆశన్న గారి భుజంగారెడ్డి హెచ్చరిక



**ఆదాబ్ సైబరాబాద్, షాద్ నగర్ :** జాతీయ ఆహార భద్రతా చట్టంకు కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన సవరణలను తక్షణమే ఉపసంహరించుకోవాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా అధ్యక్షుడు ఆశన్న గారి భుజంగారెడ్డి డిమాండ్ చేశారు. పేదలు, వికలాంగులు, వృద్ధులు, వితంతువులు, గిరిజనులు, భూమిలేని వ్యవసాయ కార్మికులు, రోజువారీ కూలీలు వంటి అత్యంత బలహీన వర్గాల ఆహార భద్రతకు ఈ సవరణలు తీవ్ర ముప్పుగా మారతాయని జిల్లా అధ్యక్షుడు ఆశన్న, భుజంగారెడ్డి పేర్కొన్నారు.కేంద్ర ప్రభుత్వం అంత్యోదయ అన్న యోజన (ఏఏవై)లో ప్రస్తుతం అమలులో ఉన్న కుటుంబ ప్రాతిపదిక అర్హత విధానాన్ని తొలగించి, వ్యక్తి ప్రాతిపదిక అర్హత విధానాన్ని అమలు చేయాలని ప్రతిపాదించడం తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. ఒక్కో వ్యక్తికి 7 కిలోల బియ్యం ఇస్తామని చెబుతున్నప్పటికీ, పెద్ద కుటుంబాలకు ప్రస్తుతం లభిస్తున్న 35 కిలోల పరిమితి దాటే ప్రయోజనం ఉండదని, మరోవైపు చిన్న కుటుంబాలు ఇప్పటి వరకు పొందుతున్న 35 కిలోల పూర్తి హక్కును కోల్పోయే పరిస్థితి ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.వృద్ధ దంపతులు, వితంతువులు, దివ్యాంగులు, గిరిజన కుటుంబాలు, భూమిలేని వ్యవసాయ కార్మికులు, రోజువారీ కూలీలు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారు, చిన్న కుటుంబాలు వంటి వర్గాలు కుటుంబ పరిమాణంతో సంబంధం లేకుండా ~~పై ఆధారపడి జీవిస్తున్నాయని తెలిపారు. ప్రతిపాదిత సవరణలు అమలైతే వారి ఆహార భద్రతకు తీవ్ర విఘాతం కలుగుతుందని అన్నారు.కుటుంబ నియంత్రణ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేసి, సగటు కుటుంబ పరిమాణాన్ని తగ్గించిన దక్షిణాది రాష్ట్రాలే ఈ నిర్ణయంతో ఎక్కువగా నష్టపోతాయని పేర్కొన్నారు. జనాభా నియంత్రణలో విజయాలు సాధించిన రాష్ట్రాలకు ఆహార ధాన్యాల కేటాయింపులు తగ్గడం అన్యాయమని విమర్శిం చారు. అలాగే, 2011 జనగణన ఆధారంగా ఉన్న చీఖీూా లబ్ధిదారుల జాబితాను నవీకరించాలని ఎన్నో సంవత్సరాలుగా డిమాండ్ ఉన్నప్పటికీ, లక్షలాది అర్హులైన పేదలను చట్ట పరిధిలోకి తీసుకు రాకుండా, వారి హక్కులను తగ్గించే విధంగా సవరణలు తీసుకు రావడం సరైంది కాదన్నారు. ప్రస్తుత జనాభా లెక్కల ప్రకారం లబ్ధిదారుల జాబితాను విస్తరించి, ఆహార భద్రత హక్కును మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు .ప్రజల దీర్ఘకాల పోరాటాల ఫలితంగా ఆహారాన్ని చట్టబద్ధ హక్కుగా గుర్తిస్తూ తీసుకొచ్చిన జాతీయ ఆహార భద్రతా చట్టాన్ని క్రమంగా బలహీనపరిచే ప్రయత్నాలు జరుగుతు న్నా యని ఆరోపించారు. ఢిల్లీ హైకోర్టు వికలాంగులకు అంత్యోదయ రేషన్ కార్డులు మంజూరు చేయాలని ఇచ్చిన ఆదేశాలకు విరు ద్ధంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరించడం సమంజసం కాదన్నారు. ప్రస్తుతం అంత్యోదయ కార్డుల ద్వారా లక్షలాది మంది వికలాంగుల కుటుంబాలు లబ్ధి పొందుతున్నాయని, వాటి ప్రయోజనాలను తగ్గించడం అంటే వారి ఆహార భద్రతను దెబ్బతీయడమేనని పేర్కొన్నారు.కేంద్ర ప్రభుత్వం వెంటనే ఈ సవరణలను ఉపసంహరించుకోవాలని, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా వికలాంగులు, పేద ప్రజలను సమీకరించి ఆందోళనలు, ఉద్యమాలు చేపడతామని ఎన్పి ఆర్డి జిల్లా అధ్యక్షుడు ఆశన్న, భుజంగారెడ్డి హెచ్చరించారు.

# జీడిమెట్ల సర్కిల్‌లో అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం



- పారిశుధ్యం, రోడ్ల మరమ్మతులు, ఆక్రమణల తొలగింపుపై అధికారులకు డిప్యూటీ కమిషనర్ ఆదేశాలు

**ఆదాబ్ సైబరాబాద్, జీడిమెట్ల:** జీడిమెట్ల సర్కిల్–55 డిప్యూటీ కమిషనర్ కార్యాలయంలో సంబంధిత శాఖల అధికారులతో డిప్యూటీ కమిషనర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్కిల్ పరిధిలో చేపట్టాల్సిన అభివృద్ధి, నిర్వహణ పనులపై అధికారులతో విస్తృతంగా చర్చించారు.సమావేశంలో చెట్ల కొమ్మల తొలగింపు, ఫుట్‌పాత్‌లపై ఆక్రమణల తొలగింపు, పారిశుధ్యంపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహణ, రోడ్లపై గుంతల పూడ్చివేత, మరమ్మతు పనులు, ప్రతి శుక్రవారం నిర్వహించే "డ్రై డే" కార్యక్రమం, దోమల నివారణ కోసం ఫాగింగ్ నిర్వహణ, వీధి దీపాల నిర్వహణ తదితర అంశాలపై సమీక్షించారు.ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని పనులను ప్రణాళికాబద్ధంగా, సకాలంలో పూర్తి చేయాలని డిప్యూటీ కమిషనర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. పారిశుధ్యం, ప్రజారోగ్యం, రహదారుల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.

# ముఖ్యమంత్రి రాకపై.. ప్రత్యేక దృష్టి..!!

- అన్నిశాఖల అధికారులను అప్రమత్తంచేసిన సీతక్క
- మేడారం రానున్నందున పనులన్ని పూర్తిచేయండి
- ఏ లోటుపాటు వచ్చినా మీదెబాధ్యతని హెచ్చరిక
- ములుగు జిల్లాలొ మూడు ఏరియల్లొ సిఎం పర్యటన
- పర్యాటకుల పనులు,జాతర పనులు జిల్లా కేంద్రంపనులు
- రాష్ట పంచాయితీరాజ్ శిశు,శాఖల మంత్రి సీతక్క



**ఆదాబ్ సైబరాబాద్, ములుగు జిల్లా :** ములుగు జిల్లాలొ చేపట్టిన పలు అభివృద్ధి పనులను పరశీలించెందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈవారంలొ మేడారం రానున్నారు. స్వయాన మంత్రి సీతక్క మీటింగ్ ఏర్పాటుచేసి అన్ని శాఖల అధికారులను అప్రమత్తం చేశారు.మొదటగా మేడారం పనులపై ప్రత్యేకదృష్టిని పెట్టారు శాశ్వతంగ పనులకు రూ250 కోట్లను మంజుచేశారు ఈపనుల్లొ గద్దెలపనులు ఇంకాపూర్తు కాకుండా పొవడంపై అంతా అసంతృప్తిలోనె ఉన్నారు ఇంకాపనులు చేస్తు ఉన్నారు అంతెకాకుండా జిల్లాలొ పలు అభివద్దిపనులకు కోట్లు ఇచ్చినందున అవి ఏ తరహాలొ ఏమేరకు చేశారనెది పరశీలి ంచనున్నారు అన్ని శాఖల అధికారులను సమావేశపరచి ఏపనులె ఏమేరకు పూర్తుచేశారొ చూస్తారని సీతక్క తెలియజేస్తూ అధికారులను సిద్దంచేశారు.


**– ములుగు,మేడారం రానున్న సి ఎం...**

ఈ వారంలోగ సిఏం రేవంత్ రెడ్డి ములుగు,మేడారం రానున్నట్లు అధికారులు అప్రమత్తం అయ్యారు. జిల్లాకేంద్రం,మేడారం సందర్శించి పరశీలించనున్నందున రెండురోజులుగ అదికారులు మేడారంలో పర్యటించి పరశీలిస్తున్నారు మంత్రి సీతక్క కూడ ప్రత్యేక దృష్టి పెట్టిననట్లు తెలుస్తుంది. జిల్లాకేంద్రంలొ అయశాఖల అధికారులు కలెక్టర్ బోర్ఢడె,ఎస్పి అద్వర్యంలొ సమీక్షను నిర్వహించారు.ముఖ్యంగ మేడారం పనులపైనె శ్రద్ద పెట్టినట్లు సిద్దం చేయాలనే ఆలోచనతొ పూర్తికాని పనులను పూర్తిచేయాలని అందరిని హెచ్చరించారు.

**– జిల్లాలొ ఇందిరమ్మ ఇండ్లు ఎందుకు వెనెకబడ్డాయి....**

జిల్లావ్యాప్తంగా ఇందిరమ్మ ఇండ్లు ఎందుకు వెనుకబడ్డా యె ? అనెది ప్రశ్నార్థకంగా మారింది ఏ ఊరులొ పూర్తికాలేదు ఎందుకు లేటు అవుతుందనే కారణంపై అధికారులతొ సమీక్షించనున్నట్లు అధికారుల ద్వార తెల్సింది.విశ్వాసనీయ వర్గాల సమాచారం మేరకు అధికారులు ఫైళ్లను,ఇండ్లనుష్ట్ర సిద్దంచేస్తున్నారు జిల్లాకలెక్టర్,ఎస్పి, ఇతరశాఖల అధికారులు సిద్దంచేయడంలొ నిమగ్నమైనారు.జిల్లాలోని అన్నిమండలాలు కూడ అధెవిధంగా ఉన్నాయి.ఈ కార్యక్రమంలొ పి ఆర్,ఆర్ అండ్ బి అధికారులు,జఎంవ డబ్యు ఎస్,భగీరథ,,ఎల్క్ సిటీ,ఐటిడిఏ మైనింగు, ఎన్,హెచ్,ఆటవీశాఖ ద అధికారులు పాల్గొన్నారు.

# ప్రసవానంతరం మహిళలు ఎలాంటి ఆహారాలను తీసుకోవాలి..



ప్రసవం తర్వాత మహిళ శరీరం పూర్తిగా కోలుకోవడానికి, అలాగే శిశువుకు తల్లిపాలు అందించడానికి సరైన పోషకాహారం అత్యంత కీలకం. గర్భధారణ సమయంలో పోషకాహారంపై ఎంత శ్రద్ధ అవసరమో, ప్రసవానంతరం కూడా అంతే ప్రాధాన్యం ఇవ్వాలని నిపుణులు సూచిస్తున్నారు. ఈ దశలో సమతుల్య ఆహారం తీసుకోవడం వల్ల శరీర పునరుద్ధరణ వేగవంతమవడంతోపాటు శక్తి పెరుగుతుంది, తల్లిపాల ఉత్పత్తికి కూడా మేలు జరుగుతుంది. ప్రసవం తర్వాత శరీరం తీవ్రమైన శారీరక ఒత్తిడిని ఎదుర్కొంటుంది. సాధారణ ప్రసవమైనా, సిజేరియన్ అయినా శరీరానికి కోలుకునే సమయం అవసరం. ఈ సమయంలో ప్రోటీన్ అధికంగా ఉండే ఆహారాలను తీసుకోవడం వల్ల కండరాల పునరుద్ధరణ, గాయాలు త్వరగా మానడం, శరీర కణజాలం మరమ్మత్తు కావడంలో సహాయపడుతుంది. గుడ్లు, పనీర్, చేర్చుకోవడం మంచిది.

# సాధారణ కొలెస్ట్రాల్ టెస్ట్ సరిపోదంట, గుండెపోటు, పక్షవాతం ముప్పును ముందే పసిగట్టే పరీక్ష ఏంటో తెలుసా?



మన శరీరంలో రెండు రకాల కొలెస్ట్రాల్ ఉంటుంది. ఒకటి మంచి కొలెస్ట్రాల్, రెండోది చెడు కొలెస్ట్రాల్. మంచి కొలెస్ట్రాల్‌ను హై డెన్సిటీ లిపోప్రొటీన్ అని, చెడ్డ కొలెస్ట్రాల్‌ను ాణూ కొలెస్ట్రాల్ అంటే లో-డెన్సిటీ లిపోప్రొటీన్ అని అంటారు. మన శరీరంలో కొవ్వులు వాటంతట అవే ఒక ప్రదేశం నుంచి మరొక ప్రదేశానికి కదలలేవు. లిపోప్రొటీన్లు వాటికి వాహకాలుగా పనిచేస్తాయి. కొవ్వు ఎక్కువగా, ప్రోటీన్ తక్కువగా ఉంటుంది. దీని కారణంగా గుండెపోటు, స్ట్రోక్ వంటి ప్రమాదాల ముప్పు పెరగుతోంది. గుండె ఆరోగ్యం ఎలా ఉందో తెలుసుకోవడానికి సాధారణంగా కొలెస్ట్రాల్ పరీక్షలు చేస్తారు.ప్రతి ఏడాది లక్షలాది మంది తమ గుండె ఆరోగ్యాన్ని తెలుసుకోవడానికి కొలెస్ట్రాల్ పరీక్షలు చేయించుకుంటారు. సాధారణంగా ఈ పరీక్షల్లో (లో-డెన్సిటీ లిపోప్రోటీన్) స్థాయిల్ని కొలుస్తారు. సాధారణంగా దీనినే చెడు కొలెస్ట్రాల్ అని పిలుస్తారు. దశాబ్దాలుగా వైద్యులు ఈ ాణూ స్థాయిల ఆధారంగానే గుండె జబ్బుల ముప్పును అంచనా వేస్తూ, స్టాటిన్స్ వంటి మందుల్ని సూచిస్తున్నారు. ఈ పరీక్ష ఎంతోమంది ప్రాణాలను కాపాడినప్పటికీ... కేవలం ఇది మాత్రమే సరిపోదని ఒక కొత్త పరిశోధన చెబుతోంది. ఆ స్టడీ ఏం చెబుతుందో ఇప్పుడు తెలుసుకుందాం.ఇటీవల ప్రముఖ వైద్య పత్రిక ప్రచురితమైన ఒక అధ్యయనం ప్రకారం... 'అపోలిపోప్రోటీన్ బి' అనే మరో రక్త పరీక్ష, గుండెపోటు, పక్షవాతం వచ్చే ముప్పును మరింత ఖచ్చితంగా గుర్తించగలదని తేలింది.రక్తంలో ఎంత కొలెస్ట్రాల్ ఉందో కొలవడం కంటే, కొలెస్ట్రాల్‌ను మోసుకెళ్లే హానికరమైన కణాలసంఖ్యను పరీక్ష లెక్కిస్తుంది. దీనివల్ల సాధారణ ాణూ కొలెస్ట్రాల్ ఉన్నవారిలో కూడా ఈ ప్రమాదకరమైన కణాల సంఖ్య ఎక్కువగా ఉంటే, వారికి గుండెపోటు వచ్చే అవకాశం ఉందని ఈ పరీక్ష ద్వారా ముందే తెలుసుకోవచ్చు.

మనం చేయించుకునే రెగ్యులర్ కొలెస్ట్రాల్ పరీక్షను 'లిపిడ్ ప్రొఫైల్' అంటారు. ఇది రక్తంలో ఉండే రకరకాల కొవ్వుల్ని కొలుస్తుంది.ఇందులో ాణూ కొలెస్ట్రాల్ ఎక్కువగా ఉంటే రక్తనాళాల్లో కొవ్వు పేరుకుపోయి, అవి మూసుకుపోయే ప్రమాదం ఉంది. అయితే, ఇక్కడే ఒక ట్విస్ట్ ఉంది. ఇద్దరు వ్యక్తులకు ాణూ కొలెస్ట్రాల్ ఒకే పరిమాణంలో ఉన్నప్పటికీ, ఆ కొవ్వును మోసుకెళ్లే కణాల సంఖ్య వేరువేరుగా ఉండవచ్చు. ప్రతి కణమూ రక్తనాళాల్లో బ్లాక్స్ ఏర్పడటానికి కారణమవుతుంది కాబట్టి, కేవలం కొవ్వు పరిమాణాన్ని మాత్రమే కొలవడం వల్ల అసలు ముప్పు ఎంత ఉందనేది ఒక్కోసారి స్పష్టంగా తెలియదు.నార్త్‌వెస్టర్న్ యూనివర్శిటీ ఫీన్‌బర్గ్ స్కూల్ ఆఫ్ మెడిసిన్‌కు చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ సియారన్ కోప్లీ-లించ్ మాట్లాడుతూ, "ప్రస్తుతం అనుసరిస్తున్న పద్ధతుల కంటే, పరీక్ష ఆధారంగా కొలెస్ట్రాల్ తగ్గించే మందుల మోతాదును నిర్ణయిస్తే మరిన్ని గుండెపోటుల్ని, పక్షవాతాల్ని నివారించవచ్చని మా పరిశోధనలో తేలింది" అని చెప్పారు.రక్తంలో తిరిగే ప్రతి హానికరమైన కొలెస్ట్రాల్ కణంపై ఈ 'అపోలిపోప్రోటీన్ బి'అనే ప్రోటీన్ ఉంటుంది. ఒక్కో కణానికి ఒకే ఒక ూాజూశీదీ మాలిక్యూల్ ఉంటుంది. కాబట్టి, రక్తంలో ూాజూశీదీ ని లెక్కిస్తే గుండెకు హాని చేసే కణాలు మొత్తం ఎన్ని ఉన్నాయో ఖచ్చితమైన లెక్క దొరుకుతుంది.ముఖ్యంగా షుగర్, ఊబకాయంమెటబాలిక్ సింద్రోమ్ లేదా ట్రైగ్లిజరైడ్స్ ఎక్కువగా ఉన్నవారిలో సాధారణ కొలెస్ట్రాల్ పరీక్ష చేసినప్పుడు ాణూ నార్మల్‌గానే ఉన్నట్లు కనిపిస్తుంది. కానీ వారి రక్తంలో ఈ హానికరమైన కణాలు చాలా ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. అలాంటి వారిలో దాగి ఉన్న గుండెపోటు ముప్పును పరీక్ష సులభంగా గుర్తిస్తుంది.పరిశోధకులు కంప్యూటర్ మోడలింగ్ ద్వారా స్టాటిన్ మందులు వాడుతున్న పెద్దవారిపై అధ్యయనం చేశారు. కేవలం ాణూ లేదా నాన్-ఎణూ స్థాయిల్ని మాత్రమే చూసి మందులు ఇవ్వడం కంటే,స్థాయిలను బట్టి చికిత్స అందించడం వల్ల భవిష్యత్తులో వచ్చే వేలాది గుండెపోటుల్ని ముందే అడ్డుకోవచ్చని కనుగొన్నారు. అయితే, దీని అర్థం పాత కొలెస్ట్రాల్ పరీక్షలు దండగ అని కాదు, వాటితో పాటు ఇది మరింత బాగా పనిచేస్తుందని అర్థం.ప్రస్తుతానికైతే వైద్యులు మొదటి ఆప్షన్‌గా సాధారణ లిపిడ్ ప్రొఫైల్ పరీక్షనే సూచిస్తున్నారు. ఎందుకంటే ఇది తక్కువ ఖర్చుతో కూడుకుంది, అందరికీ అందుబాటులో ఉంటుంది. అయితే, కింది సమస్యలు ఉన్నవారికి ూాజూశీదీ పరీక్ష అదనపు రక్షణగా ఉపయోగపడుతుంది.
ఊబకాయంతో బాధపడేవారు
ట్రైగ్లిజరైడ్స్ చాలా ఎక్కువగా ఉండేవారు
కుటుంబంలో గుండెజబ్బుల చరిత్ర ఉన్నవారు
అన్ని రిస్క్ ఫ్యాక్టర్స్ నార్మల్‌గా ఉన్నవారు

# " ప్రేమ అంటే లాభనష్టాల వ్యాపారం కాదు", శ్రీకృష్ణుడు చెప్పిన నిస్వార్థ ప్రేమ సత్యం!



"షరతులు లేని ప్రేమ, స్వార్థం లేని మాట, కారణం లేని దానం, ప్రతిఫలాపేక్ష లేని ఆదరణ... ఇదే నిజమైన ప్రేమ యొక్క అసలు తత్వం." భగవద్గీతలోని కృష్ణ పరమాత్ముని ఈ అద్భుతమైన కొటేషన్, ప్రేమ గురించి మన పాత ఆలోచనల్ని పూర్తిగా మార్చేస్తుంది. ఇది కేవలం ఒక అందమైన కవితా పంక్తి కాదు. బంధాల్లో నియంత్రణలేకుండా, హృదయాన్ని తేలికగా ఉంచుకునే ఒక అద్భుతమైన జీవన విధానం. ఈ రోజుల్లో ప్రేమను వ్యాపారంగా చూసేవాళ్లు బోలెడుమంది ఉన్నారు. అలాంటివారికి కృష్ణ పరమాత్ముని సందేశం ఓ కనువిప్పు. ఈ సందేశం గురించి పూర్తిగా తెలుసుకుందాం.షరతులు లేని ప్రేమ అంటే అవమానాల్ని భరించడం, లేదా మిమ్మల్ని బాధపెట్టే చోట పడి ఉండటం కాదు. మీకంటూ హద్దులు ఉండాలి. కానీ, అవతలి వ్యక్తి పర్ఫెక్ట్‌గా ఉండాలని కోరుకోకపోవడం, వారు తప్పులు చేసినప్పుడు ప్రేమను దూరం చేయకపోవడం, వారు ఎదుగుతున్నప్పుడు వారికి మానసిక ప్రశాంతతను ఇవ్వడమే నిజమైన ప్రేమ.

ఆచరణలో ఇది ఎలా ఉంటుంది? :"నువ్వు నీ బెస్ట్ ఇవ్వలేనప్పుడు కూడా నేను నీ గురించి ఆలోచిస్తాను. నాకు బాధ కలిగినా నీకు మంచి జరగాలనే కోరుకుంటాను. నన్ను నేను కాపాడుకోవడానికి నేను నీకు దూరంగా జరగవచ్చేమో కానీ, నీకు కీడు జరగాలని కోరుకోను."2. స్వార్థం లేని మాట (మాటలను ఆయుధాలుగా మార్చకుండా)మనం మాట్లాడే చాలా మాటల వెనుక ఏదో ఒక అజెండా లేదా స్వార్థం ఉంటుంది.తిరుపతి: వివాహేతర సంబంధం పెట్టుకుని.. ఇప్పుడు ఏడిస్తే ఏం లాభంఒక వాదనలో గెలవాలని చూడటం.అవతలి వారిని ఇంప్రెస్ చేయాలని ప్రయత్నించడం.మన మాటలతో వారిని లొంగదీసుకోవాలని (మేనిప్యులేట్) చూడటం.దీని నిజమైన అర్థం:"ఉద్దేశం లేకుండా మాట్లాడటం" అంటే బాధ్యత లేకుండా మాట్లాడటం కాదు. మాటల వెనుక ఎటువంటి గుప్త అజెండాలు లేకపోవడం. అవతలి వ్యక్తిని కంట్రోల్ చేయడానికి కాకుండా, వారితో మనస్ఫూర్తిగా కనెక్ట్ అవ్వడానికి మాట్లాడటం.ఆచరణలో ఇది ఎలా ఉంటుంది? :నాటకాలు ఆడకుండా "నాకు బాధ కలిగింది" అని నేరుగా చెప్పడం, తిరుగు సమాధానం ఆశించకుండా మనస్ఫూర్తిగా మెచ్చుకోవడం, ఎదుటివారు మాట్లాడుతున్నప్పుడు మన వాదనను సిద్ధం చేసుకోకుండా ప్రశాంతంగా వినడం. ఇలా మాట్లాడినప్పుడు బంధాల్లో నమ్మకం పెరుగుతుంది. 3. కారణం లేని దానం (ఉదారత్వాన్ని ఒక నైజంగా మార్చుకోవడం) మనం ఏదైనా ఇచ్చేటప్పుడు చాలా వ్యూహాత్మకంగా ఆలోచిస్తాం. కానీ కారణం లేకుండా ఇవ్వడం అంటే అమాయకంగా ఉండి అందరి చేతిలో మోసపోవడం కాదు.

# మహాదేవపురంలో వైఎస్సార్ 77వ ఘనంగా జయంతి నిర్వహించిన వైఎస్సార్ సేవా సంఘం





**ఆదాబ్ సైబరాబాద్, కుత్బుల్లాపూర్ :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం వైయస్ఆర్ నాయకులు సాతాల గోపాల్ ఆధ్వర్యంలో మహాదేవపురంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.
డాక్టర్ వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించి, కేక్ కట్ చేసి ఆయన సేవలను స్మరించుకున్నారు.
ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, డాక్టర్ వైఎస్సార్ పేదల సంక్షేమానికి జీవితాన్ని అంకితం చేసిన మహానేత అని కొనియాడారు. ఆయన అమలు చేసిన సంక్షేమ పథకాలు నేటికీ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏపీ రాష్ట్ర మేధావుల ఫోరం అధ్యక్షులు వై ఈశ్వర్ ప్రసాద్ రెడ్డి, ఏపీ రాష్ట్ర అధికార ప్రతినిధులు జూపూడి ప్రభాకర్, ఆరే శ్యామల, కారుమూరు వెంకటరెడ్డి హాజరయ్యారు.
ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సేవా సంఘం సభ్యులు గంగిరెడ్డి సూర్యప్రకాశ్ రెడ్డి, మల్లు సురేందర్ రెడ్డి, వెంకటస్వామి రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, మురళి నాయక్, రాంభూపాల్ రెడ్డి, నరేందర్ రెడ్డి, సీతారాం, అంజి తదితరులు పాల్గొన్నారు. అలాగే వైఎస్సార్ అభిమానులు, జగనన్న సైనికులు పెద్ద సంఖ్యలో హాజరై డాక్టర్ వైఎస్సార్‌కు ఘనంగా నివాళులర్పించారు.

# వైఎస్ఆర్సీపీ నేత శీలం శ్రీను ఆధ్వర్యంలో వైఎస్ఆర్ జయంతి వేడుకలు

- వైఎస్ఆర్ గారి 77వ జయంతి సందర్భంగా షాద్ నగర్ లో ఘన నివాళులు
- షాద్ నగర్ ముఖ్యకూడలిలో వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాల వేసి కేక్ కట్ చేసిన వైఎస్ఆర్సీపీ నాయకులు
- ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహానేతకు ఘన నివాళి
- షాద్‌నగర్‌లో వైఎస్ రాజశేఖర రెడ్డి 77వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహణ



**ఆదాబ్ సైబరాబాద్ షాద్ నగర్ జులై 08:**దివంగత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, ప్రజానాయకుడు వై.ఎస్. రాజశేఖర రెడ్డి 77వ జయంతి సందర్భంగా షాద్‌నగర్ చౌరస్తా ప్రధాన కూడలిలో ఘనంగా నివాళులర్పించారు. వైఎస్సార్ యువనేత శీలం శ్రీను ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మహానేత విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన సేవలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా శీలం శ్రీను మాట్లాడుతూ... అధికారం అంటే ప్రజలకు సేవ చేయడమే అనే భావనను తన పాలన ద్వారా ఆచరణలో చూపించిన నాయకుడు వైఎస్ రాజశేఖర రెడ్డి అని కొనియాడారు. పేదల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేసి వారి జీవితాల్లో వెలుగులు నింపారని పేర్కొన్నారు. రైతుల సమస్యలను తన సమస్యలుగా భావించి వారికి అండగా నిలిచిన అపర భగీరథుడిగా వైఎస్సార్ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు.జూలై 8న నిర్వహించిన 77వ జయంతి సందర్భంగా మహానేత సేవలను స్మరించుకోవడం ప్రతి తెలుగువాడికి గర్వకారణమని పేర్కొన్నారు. ఆయన చూపిన ప్రజాసేవా మార్గం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని, సమాజంలోని బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని తెలిపారు.
పేదల సంక్షేమం, రైతుల అభ్యున్నతి, ఆరోగ్య సేవలు, విద్యావకాశాలు, సాగునీటి ప్రాజెక్టులు వంటి రంగాల్లో మహానేత డాక్టర్ వైఎస్సార్ చేసిన సేవలు చిరస్మరణీయమని నేతలు పేర్కొన్నారు. ప్రజల కోసం ఆలోచించిన నాయకుడిగా, ప్రజల హృదయాల్లో నిలిచిన మహానేతగా వైఎస్సార్ ఎప్పటికీ స్ఫూర్తిదాయకుడని అన్నారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ నాయకులు పత్తి సంతోష్, ఈదులపల్లి నర్సింహా, బైరంపల్లి డిప్యూటీ సర్పంచ్ కుంటోళ్ల నరేష్, బిక్షపతి, ప్రవీణ్, నరహరి యాదవ్, రమణ రెడ్డి, చెన్నయ్య గౌడ్, ప్రకాష్, కొంకళ్ళ నర్సింహా మరియు అభిమానులు పాల్గొన్నారు..

# భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ షాద్ నగర్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 10వ తేదీ న జరిగే రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలలు మరియు కళాశాలలు బంద్ ను విజయవంతం చేయాలి

- ఈ రోజు ఎస్ఎఫ్ఐ(ఎస్ ఎఫ్ ఐ) షాద్ నగర్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది
- షాద్ నగర్ డివిజన్ కార్యదర్శి వడ్ల శ్రీకాంత్ మాట్లాడుతూ




**ఆదాబ్ సైబరాబాద్, షాద్ నగర్ :** 27వేల ప్రభుత్వ పాఠశాలలను 4 వేలకు కుదించాలనే ఆలోచనను మానుకోవాలి.ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు రెండు జతల యూనిఫామ్, పాఠ్యపుస్తకాలు అందించాలి. మధ్యాహ్న భోజన పథకానికి నిధులు పెంచి, అక్షయ పాత్ర, ఇస్కాన్, మన్నా సంస్థలకు కాకుండా మహిళా సంఘాలకు అప్పగించాలి.
ఖాళీగా ఉన్న టీచర్, ఎమ్ ఈ ఓ డి ఈ ఓ మరియు లెక్చరర్స్ పోస్టులను భర్తీ చేయాలి.ప్రైవేట్, కార్పోరేట్ విద్యావ్యాపారాన్ని అరికట్టి, ఫీజు నియంత్రణ చట్టం చేయాలి.విద్యాహక్కు చట్టం అమలు చేసి, పేద విద్యార్థులకు 25% ఉచిత ప్రవేశాలు కల్పించాలి.ప్రైవేట్, కార్పోరేట్ విద్యాసంస్థలలో విచ్చలవిడిగా తెరిచిన పుస్తకాలు, యూనిఫామ్, నోట్బుక్ విక్రయ కేంద్రాలను మూసివేయాలి.పెండింగ్ స్కాలర్షిప్స్ మరియు ఫీజు రీయంబర్స్మెంట్ విడుదల చేసి జి.ఓ నెం: 7,8,9 లను రద్దు చేయాలి.ఇంటర్ కళాశాలలకు మధ్యాహ్న భోజన పథకాన్ని తక్షణమే ప్రారంభించి, నిధులు కేటాయించాలి.అద్దె భవనాలలో నడుస్తున్న పాఠశాలలు, హాస్టల్స్, గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలి.6ప్రతి పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్స్ను ఏర్పాటు చేసి అధునాతన భవనాలను నిర్మించాలి.
విద్యార్థులకు ఉచిత రవాణా సౌకర్యం కల్పించి, బడి బస్సులు నడపాలి. ఉచిత బస్పాస్లు ఇవ్వాలి.పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్, కాస్మోటిక్ ఛార్జీలు పెంచి, పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి.
ప్రతి పాఠశాలకు కరెంట్, ఇంటర్నెట్, త్రాగునీరు, వంటషెడ్లు, మరుగుదొడ్లు సౌకర్యాన్ని కల్పించాలి.
ఎన్ ఈ పి 2020 తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయకుండా అసెంబ్లీలో తీర్మాణం చేయాలి.బెస్ట్ అవైలబుల్ స్కీమ్ బకాయిలు 250 కోట్ల రూపాయలు విడుదల చేయాలి వారు అన్నారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు అదిల్, చరణ్, రామ్ చరణ్, శివ తదితరులు పాల్గొన్నారు.

# పవన్‌కల్యాణ్ అభిమాని నిరంజన్ మృతి - 'ఓజీ-2' చూద్దామనే కోరిక నెరవేరకుండానే మృత్యు ఒడిలోకి!

**హైదరాబాద్** ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు వీరాభిమాని అయిన హనుమకొండకు చెందిన పొనుగంటి నిరంజన్ (17) మృతి చెందారు. జన్యుపరమైన సమస్యల త అరుదైన వ్యాధితో సతమతమవుతూ, ఎదుగుదల లోపించి మంచా నికే పరిమితమైన నిరంజన్‌ను గత నెలలో ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ పరామర్శి ంచారు. ఇటీవల అతడి ఆరోగ్యం మరింత క్షీణించడంతో తల్లిదండ్రులు అతడికి మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్‌కు తీసుకువచ్చారు. హాస్పిటల్‌లోనే చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి నిరం జన్ కన్నుమూశారు. మరోవైపు నిరంజన్ కుటుంబానికి ప్రముఖ నటుడు సోనూసూద్ వీడియో కాల్ ద్వారా పరామర్శించారు.ఆ కోరిక తీరకుండానే : నిరంజన్‌ను కలిసినప్పుడు పవన్ కల్యాణ్ ఎంతో ఆత్మీయంగా హత్తుకుని బాలుడికి ధైర్యం చెప్పారు. అతడితో సెల్ఫీ తీసుకున్నారు. నిరంజన్‌కు తిరుమల శ్రీవారి ప్రసాదాన్ని అందజేశారు. 'తనకు కుక్కపిల్లను పెంచుకోవాలని ఉందని' నిరంజన్ పవన్‌కల్యాణ్‌తో చెప్పగా 'కొని పంపిస్తా చిన్నా' అంటూ హామీ ఇచ్చారు. అలాగే 'ఓజీ-2' సినిమా తీస్తే అందులో నువ్వే నా స్పెషల్ గెస్ట్' అని, కలిసి సినిమా చూద్దామని పవన్ కల్యాణ్ ఇటీవల నిరంజన్‌ను కలిసిన సందర్భంగా చెప్పారు. ఈలోపే ఇంత విషాదం జరగడం పవన్ అభిమానులను తీవ్రంగా



కలిచివేస్తోంది. నిరంజన్ కోరినవి వెంటనే అందించాల్సిందిగా పవన్ కల్యాణ్ తన టీం మెంబర్స్‌ను ఆదేశించారు. దీంతో పవన్ టీమ్, జనసేన కార్యకర్తలు హైదరాబాద్‌లోని డాగ్ ఫాంలో ఖరీదైన లాసా అప్సో జాతికి చెందిన కుక్కపిల్ల తో పాటు ట్యాబ్‌ను తీసుకువచ్చి నిరంజన్‌కు అందజేశారు. తల్లిదండ్రులు రాంగోపాల చారి, మానస చేతుల మీదుగా నిరంజన్‌కు అందించ డంతో ఆ బాలుడి కళ్లల్లో అంతులేని ఆనందం కనిపించింది. తన అభిమాన హీరో తాను అడిగిన వెంటనే కానుకలు పంపారని నిరంజన్ ఎంతో సంబురపడ్డాడు. అడిగిన వెంటనే కుక్కపిల్లను, ట్యాబ్‌ను అందజేసిన పవన్‌కు నిరంజన్ తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.నిరంజన్ కుటుంబానికి సోనూసూద్ పరామర్శ : నిరంజన్ మరణవార్త తెలుసుకున్న ప్రముఖ సినీ నటుడు సోనూసూద్ వీడియో కాల్ ద్వారా అతడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. సాయం అందించేందుకు తాను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని తెలిపారు. పవన్ కల్యాణ్ ఆర్థిక సాయం : ఈ నెల 17వ తేదీన ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్‌కల్యాణ్ హనుమకొండలో పర్యటించారు. పట్టణంలోని హనుమాన్‌గర్‌లో జన్యుపరమైన వ్యాధితో బాధపడుతున్న నిరంజన్ అనే అభిమాని ఇంటికి వెళ్లి పరామర్శించారు. కదల్లేని స్థితిలో మంచానికే పరిమితమైన నిరంజన్‌ను ఆప్యా యంగా పలకరించారు. అతడి తల్లిదండ్రులు పొనుగోటి రాంగోపాల్ - మానసతో మాట్లాడి నిరంజన్ ఆరోగ్య పరిస్థితులను తెలుసుకున్నారు. ఇది వరకు ఎక్కడ వైద్యం చేయిస్తున్నారనే వివరాలను అడిగారు. నిరంజను కాపాడుకోవడానికి ఏయే అవకాశాలు ఉన్నాయనే విషయంపై ఆరా తీశారు. అనంతరం వైద్య ఖర్చుల నిమిత్తం బాలుడికి రూ.లక్ష ఆర్థిక సాయాన్ని అందించారు.వేంకటేశ్వరస్వామి ఆశీస్సులను అందజేసి : తిరుమల వేంకటేశ్వర స్వామి ఆలయం నుంచి తెప్పించిన వస్త్రాన్ని నిరంజన్‌కు పవన్ కల్యాణ్ కప్పారు. స్వామివారి అక్షింతలు వేసి అతడిని ఆశీర్వదించారు. తర్వాత నిరంజన్? ఆరోగ్యంగా ఉన్న సమయంలో పవన్ కల్యాణ్‌ను అనుకరిస్తూ వేసిన డ్యాన్స్ వీడియోలను వీక్షించారు. అనంతరం నిరంజన్ ఆరోగ్యం బాగుపడాలని భద్రకాళి అమ్మవారి ఆలయంలో నిర్వహించారు.గుర్తుండిపోయేలా పవన్ నోట్ : బాలుడిని పరామర్శించిన పవన్ అతనికి చిరకాలం గుర్తుండిపోయేలా ఓ నోట్ రాసి ఇచ్చారు. 'ప్రియమైన నిరంజన్‌కు ప్రేమతో - దుర్గామాత ఆశీస్సులతో చల్లగా ఉండాలని కోరుకుంటున్నా' అని డైరీలో పవన్ కల్యాణ్ రాశారు. నిరంజన్ తల్లిదండ్రుల జీవనోపాధి గురించి అడిగి తెలుసుకున్నారు.జీవనోపాధి మరింత మెరుగుపర్చేందుకు : నిరంజన్ తండ్రి గతంలో కాకతీయ ఆస్పత్రి క్యాంటీన్‌లో పని చేసేవారని తెలిపారు. వారి జీవనోపాధి మరింత మెరుగుపర్చేందుకు క్యాంటీన్ పెట్టించాలని తెలంగాణ జనసేన నాయకులకు పవన్ కల్యాణ్ తెలిపారు. అయితే తనను పరామర్శించే క్రమంలో బాలుడు కుక్కపిల్ల బొమ్మను చూపి పెంచుకోవాలని ఉందని పవన్‌కల్యాణ్‌కు చెప్పాడు. దాంతో ఆయన హైదరాబాద్‌లోని డాగ్ ఫాంలో ఖరీదైన లాసా అప్సో జాతికి చెందిన కుక్కపిల్లను కొని పంపించారు. దీనితో పాటు సినిమాలు చూసుకునేందుకు వీలుగా సామ్‌సంగ్ ట్యాబ్‌ను బహూకరించారు.

# ముగిసిన తెలంగాణ ఉన్నత విద్యా మండలి ప్రతినిధుల బృందం జర్మనీ, స్విట్జర్లాండ్ పర్యటన



**రామగిరి, జూలై 08 :** తెలంగాణ ఉన్నత విద్యా మండలి ఆధ్వర్యంలో రాష్ట్రానికి చెందిన 35 మంది ప్రతినిధుల బృందం జర్మనీ, స్విట్జర్లాండ్ దేశాల్లో చేపట్టిన విద్యా అధ్యయన పర్యటన అత్యంత విజయవంతంగా ముగిసిందని మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ఖాజా అల్తాఫ్ హుస్సేన్ తెలిపారు. జూన్ 28 నుండి జూలై 6 వరకు సాగిన ఈ విదేశీ పర్యటన తెలంగాణ ఉన్నత విద్యా రంగానికి సరికొత్త దిశను చూపించనుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ అధ్యాపక బృందం వీసీకి అభినందనలు తెలియజేసింది. అనం తరం పర్యటన వివరాలు, సాధించిన అభ్యస నాలను వీసీ మీడియాకు వివరించారు. అంత ర్జాతీయ ఖ్యాతి గల విద్యా సంస్థలైన యూ నివర్సిటీ ఆఫ్ గోట్టింగెన్, మ్యూనిక్, మెర్సిడెస్-బెంజ్ సెంట్రల్ ఫెసిలిటీ సెంటర్, యూనివర్సి టీ ఆఫ్ ఆఖెన్, ఓస్నాలియా విశ్వవిద్యాలయా లను సందర్శించినట్లు తెలిపారు. ఈ సంస్థలలో అనుసరిస్తున్న ఉన్నత విద్య, పరిశోధనలు, వినూత్న బోధన పద్ధతులు, పరిశ్రమ--విద్యా రంగాల భాగస్వామ్యాలను క్షుణ్ణంగా పరిశీలించినట్లు వెల్లడించారు. రాబోయే రోజుల్లో అంతర్జాతీయ విశ్వవిద్యాలయాలతో కలిసి ఆయా కార్యక్రమాల రూపకల్పనకు పర్యటన దోహద పడుతుందన్నారు.ఎక్స్ఛేంజ్ ప్రోగ్రామ్‌లు : విద్యార్థులు, బోధనా సిబ్బంది పరస్పర మార్పిడి ట్విన్నింగ్ ప్రోగ్రామ్స్ : విదేశీ వర్సిటీలతో సంయుక్త విద్యా కోర్సులుసంయుక్త పరిశోధనలు : అంతర్జాతీయ స్థాయి రీసెర్చ్ ప్రాజెక్టుల నిర్వహణడిజిటల్ లెర్నింగ్ : ఆన్‌లైన లఅభివృద్ధిగ్రామీణ వర్సిటీలకు దిక్సూచిపరిమిత వనరులతోనే నాణ్యమైన విద్యను ఎలా అందించవచ్చో, డిజిటల్ టెక్నాలజీ ఆధారిత బోధన, పరిశోధనాభిముఖ పరిపాలన, కమ్యూనిటీతో అనుసంధానాన్ని ఎలా సమర్థవంతంగా అమలు చేయాలో యూరప్ వర్సిటీలు మార్గదర్శకత్వాన్ని చూపాయని వీసీ కొనియాడారు. ప్రత్యేకంగా తెలంగాణలోని గ్రామీణ, అర్బన్-రూరల్ ప్రాంతాల్లో కొత్తగా ఏర్పాటవుతున్న విశ్వవిద్యాలయాలకు ఈ నమూనాలు ఎంతో ఉపయుక్తంగా నిలుస్తాయన్నారు. ప్రాంతీయ అభివృద్ధి, సామాజిక న్యాయం, సమగ్ర పురోగతి సాధించడమే విద్యాసంస్థల కావాలని పిలుపునిచ్చారు.

# తెలంగాణలో కేంద్రమంత్రి జేపీ నడ్డా పర్యటన



**హైదరాబాద్, జులై 8 :** కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా (గురువారం) తెలంగాణలో పర్యటించనున్నారు. పలు కార్యక్రమాలకు ఆయన హాజరుకానున్నారు. ఈ మేరకు నడ్డా పర్యటన షెడ్యూల్ ఖరారైంది. రేపు ఉదయం 10:55 నిమిషాలకు శంషాబాద్ ఎయిర్ పోర్టుకు చేరుకోనున్నారు. మధ్యాహ్నం 12 గంటలకు బీబీనగర్ ఎయిమ్స్‌కు వెళ్లనున్నారు. మధ్యాహ్నం 12 నుంచి 1:30 గంటల వరకు ఎయిమ్స్‌పై సమీక్ష సమావేశం నిర్వహించనున్నారు. 2:45 నుంచి బీబీనగర్ ఎయిమ్స్ నుంచి బీజేపీ రాష్ట్ర కార్యాలయానికి బయల్దేరనున్నారు. మధ్యాహ్నం 3:30 గంటలకు బీజేపీ రాష్ట్ర కార్యాలయానికి వెళ్లనున్నారు. మధ్యాహ్నం 3:30 నుంచి 5 గంటల వరకు బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ముఖ్య నేతలతో నడ్డా కీలక సమావేశం నిర్వహించనున్నారు. సాయంత్రం 5:10 గంటలకు బీజేపీ రాష్ట్ర కార్యాలయం నుంచి తాజ్ డెక్కన్‌కు వెళ్లనున్నారు. సాయంత్రం 5:30 నుంచి 7 గంటల వరకు తాజ్ డెక్కన్‌లో మేధావులతో సమావేశం కానున్నారు. తాజ్ డెక్కన్ నుంచి 7:10 నిమిషాలకు బయలుదేరి రాత్రి 9 గంటలకు శంషాబాద్ ఎయిర్ పోర్ట్ నుంచి ఢిల్లీకి జేపీ నడ్డా వెళ్లనున్నారు.

# గ్రామ రెవెన్యూ అధికారి నుంచి జిల్లా రిజిస్ట్రార్‌గా వరుసగా 8 ప్రభుత్వ కొలువులు సాధించిన యువకుడు

**హైదరాబాద్ :** ఆ యువకుడిది కల్లుగీత కుటుంబం. ప్రభుత్వ ఉద్యోగమే లక్ష్యంగా అహర్నిశలు శ్రమించాడు. తండ్రి స్ఫూర్తి ద్వారా పట్టుదలతో చదివి 2018లో వీఆర్‌వోగా ఉద్యోగం పొందాడు. ఆ తర్వాత ఫారెస్ట్ బీట్ ఆఫీసర్, రైల్వే ఎస్సై, సీఆర్‌పీఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్, రైల్వే జేఈ, రాష్ట్ర పోలీస్ శాఖలో సబ్ ఇన్‌స్పెక్టర్ ఇలా వరుస కొలువులు సాధించాడు. అంతేకాదు రాష్ట్రస్థాయిలో ఉన్నత కొలువైన గ్రూప్-1లో 36వ ర్యాంకు సాధించి జిల్లా రిజిస్ట్రార్‌గా ఎంపికయ్యాడు. మరి అతడు ఎలా సన్నద్ధమయ్యాడు? ప్రిపరేషన్? వెనకున్న ప్రణాళికలేంటో తెలుసుకునేందుకు అతడితో 'ఈనాడు ఈటీవీ భారత్'సంప్రదించింది.మీరు ప్రాథమిక, ఉన్నత విద్యను ఎక్కడ అభ్యసించారు నేను హనుమకొండలో పుట్టి పెరిగాను. స్థానిక తేజస్వి స్కూల్‌లో పదోతరగతి వరకు చదువుకున్నాను. ఇంటర్మీడియట్, ఇంజినీరింగ్‌ను వరంగల్‌లోని ఎస్ఆర్ విద్యా సంస్థలో పూర్తి చేశాను.



ప్రభుత్వ ఉద్యోగాల కోసం అందరిలాగే మీరూ సన్నద్ధమయ్యారు. కానీ 8 కొలువులు ఎలా సాధించారు?నేను 2015లో ఇంజినీరింగ్ పూర్తి చేశాను. ఇలా బీటెక్ చేస్తూనే పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయ్యాను. ఆ తర్వాత కూడా 2019 వరకు పూర్తిగా చదవుకే నా సమయం కేటాయించాను. ఈ సమయంలో ప్రభుత్వం ప్రకటించిన ఉద్యోగాలు రాస్తూ వచ్చాను. 2019లో శాఖల ఉద్యోగాల కోసం అవసరమైన కామన్? సిలబస్‌పై ఎక్కువ దృష్టి పెట్టాను. దీంతో పాటు మెంటార్స్ సూచనలు పాటించడం, కోచింగ్ సంస్థల్లో శిక్షణ తీసుకోవడం వల్ల విజయావకాశాలు పెరిగాయి.మీరు లక్ష్యంతోనే ప్రభుత్వ ఉద్యోగం సాధించారాలేక ఇది మీ తల్లిదండ్రుల కలామా నాన్న కేంద్ర ప్రభుత్వ ఉద్యోగి. ప్రస్తుతం పరకాలలో పోస్ట్‌మాస్టర్‌గా పనిచేస్తున్నారు. మా నాన్న స్ఫూర్తితో నేను కూడా ఒక ఉన్నతమైన ప్రభుత్వ కొలువు సాధించాలనుకున్నాను. దీని కోసం బీటెక్ నుంచే కాంపిటేటివ్ ఎగ్జామ్స్ కోసం ప్రిపేర్ అవుతూ వచ్చాను.మొదట ఎస్సైగా విధులు నిర్వహించారు. ఇప్పుడు రిజిస్ట్రార్‌గా పనిచేస్తున్నారు. ఈ రెండు ఉద్యోగాల అనుభవం ఎలా ఉంరెండు ఉద్యోగాలు పూర్తి భిన్నంగా ఉన్నాయి. నేను 019లో ఎస్సైగా ఎంపికై, ఐదు సంవత్సరాలు ఉమ్మడి వరంగల్‌లో వివిధ పోలీస్? స్టేషన్లలో పనిచేశాను. అయితే, ముందు నుంచే గ్రూప్? 1 ఉద్యోగాల పట్ల ఆసక్తి ఉండటంతో, 2024లో నోటిఫికేషన్ వెలువడగానే సంవత్సరం పాటు సెలవు పెట్టి, పూర్తిగా చదవడానికే ఆదాయం అందించే శాఖలో, రోజూ రూ.కోట్ల లావాదేవీలతో సాగే ఈ సున్నితమైన ఉద్యోగం ఛాలెంజింగ్‌గా ఉంది.మీరు ఎంతకాలం ట్రైనింగ్ పూర్తి చేశారు ప్రస్తుతం ఎలా సాగుతోందిసాధారణంగా గ్రూప్1 ఉద్యోగ శిక్షణ ఒక సంవత్సరం పాటు ఉంటుంది. ఇందులో భాగంగా నేను ఇండిపెండెంట్ సబ్? రిజిస్ట్రార్‌గా వైరాలో మూడు నెలలు పనిచేశాను. ఆరు వారాలు ఫౌండేషన్? కోర్సు కూడా జరిగింది. సెప్టెంబర్‌లో హెడ్ ఆఫీసులో పనిచేయడంతో ఏడాది శిక్షణ పూర్తవుతుంది.

# నాకు మంత్రి పదవి ఇవ్వండి నీళ్లు ఎలా రావో చూస్తా

**వరంగల్:** గురుదక్షిణ చెల్లించేందుకే సీఎం రేవంత్ రెడ్డి నీళ్లను వదులుతున్నారని మాజీ మంత్రి హరీశ్ రావు ఆరోపించారు. కాళేశ్వరంలో నీళ్లు ఉండి కూడా లిఫ్ట్ చేయకపోవడం క్రిమినల్ నెగ్లిజెన్స్ కిందకు వస్తుందన్నారు. ఇలాంటి వారిని ఉరితీసినా తప్పులేదన్నారు. నీళ్లు ఉండి కూడా వరంగల్ జిల్లాకు అన్యాయం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. మంగళవారం రేవంత్ రెడ్డి ప్రసంగం సొల్లు తప్ప, ఏదీ నిజం లేదని, అబద్ధాలకు చొక్కా తొడిగితే రేవంత్ రెడ్డిలా ఉంటుందని ఎద్దేవా చేశారు. అబద్ధాల్లో నోబెల్ ఇవ్వాల్సి ఉంటే రేవంత్‌కే ఇవ్వాలని సూచించారు.తుమ్మిడిహట్టి పేరిట రూ.2,328 కోట్లు తిన్నారు : కాంగ్రెస్ ఉన్నప్పుడే తుమ్మిడిహట్టికి ఒప్పందం అయినట్లు సీఎం చెప్పారని, తుమ్మిడిహట్టికి రూ.6,500 కోట్లు ఖర్చుపెట్టినట్లు సీఎం చెబుతున్నారని, 8 ఏళ్లు కేంద్రం, రాష్ట్రం, మహారాష్ట్రలో కాంగ్రెస్ ప్రభుత్వాలే ఉన్నాయని హరీశ్ రావు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం తుమ్మిడిహట్టిలో తట్టెడు మట్టి ఎందుకు తీయలేదు? ప్రశ్నించారు. పనులు చేయకుండా రూ.2,328 కోట్లు తిన్నారని, మట్నబిలైజేషన్ అడ్వాన్స్‌లు పేరిట కాంగ్రెస్ నేతలు రూ.2,328 కోట్లు తిన్నారని ఆరోపించారు. తమ ప్రభుత్వం రాగానే మట్నబిలైజేషన్ అడ్వాన్స్ విధానాన్ని తొలగించామని, తుమ్మిడిహట్టికి అనుమతి ఇవ్వాలని మహారాష్ట్ర ఇరిగేషన్



మంత్రిని కలిశానని అన్నారు.కాంగ్రెస్ సీఎంలు కోరితేనే ఇవ్వలేదని, మీకు ఎలా ఇస్తామని ప్రశ్నించారని తెలిపారు. తుమ్మిడిహట్టి నిర్మాణానికి తాము అన్ని ప్రయత్నాలు చేశామని పేర్కొన్నారు. ప్రాజెక్టును కావాలని మార్చలేదని, నీటి లభ్యత తక్కువగా ఉన్నందున ప్రత్యామ్నాయం చూసుకోవాలని కేంద్రం లేఖ రాసిందని, నీళ్లు లేని చోట తుమ్మిడిహట్టి ప్రాజెక్టును కాంగ్రెస్ తలపెట్టిందని ఆరోపించారు. రేవంత్ రెడ్డి అసత్య మాటలు మాట్లాడటం ఇప్పటికైనా మానాలని హితువు పలికారు."నీటిపారుదల మంత్రిగా నాకు 3 నెలలు అవకాశం ఇవ్వండి. నీళ్లు ఎలా రావో చూస్తా. కన్నెపల్లి నుంచి ఎల్లంపల్లి వరకు నీళ్లు తెస్తా. నీళ్లు తీసుకురాలేకపోతే రాజకీయాల నుంచి తప్పుకుంటా. ఈ మూడు నెలలపాటు జీతం, కారు, ప్యూన్, ఫ్యాన్ ఏమీ వద్దు. నాకు పదవులు ఏం కొత్త కాదు. 13 ఏళ్లు మంత్రిగా చేశాను" - హరీశ్‌రావు, మాజీ మంత్రిరాజీనామా చేస్తా : సీఎం తీరు దొంగే దొంగ అన్నట్లు ఉందని ఎద్దేవా చేశారు. తుమ్మిడిహట్టిని 152 మీటర్ల ఎత్తులో నిర్మించేందుకు మహారాష్ట్ర అనుమతి ఇచ్చిందని చెప్పారని, ఒకవేళ అనుమతి ఇచ్చింది నిజమే అయితే రేవంత్ రెడ్డి ఆ ఒప్పందాన్ని బయటపెట్టాలని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి ఆ ఒప్పందాన్ని బయటపెడితే రాజీనామా చేస్తామని సవాల్ చేశారు. తుమ్మిడిహట్టి నిర్మిస్తామని కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టిందని, కాంగ్రెస్ వచ్చి రెండున్నరేళ్లు అయినా తుమ్మిడిహట్టి కోసం ఏం చేసిందని ప్రశ్నించారు. కాంగ్రెస్ డీఎన్ఏలోనే అవినీతి ఉందని విమర్శించారు. రేవంత్‌రెడ్డి టీడీపీలో ఉండగా జలయజ్ఞాన్ని ధనయజ్ఞం అని విమర్శించారని గుర్తు చేశారు. రేవంత్‌రెడ్డి పార్టీ మారగానే మాటమార్చారని వెల్లడించారు. మేడిగడ్డ వద్ద బ్యారేజీ కట్టవద్దని నిపుణులు చెప్పలేదని, మేడిగడ్డ వద్ద బ్యారేజీ వద్దని నిపుణులు చెప్పినట్లు సీఎం అసత్యాలు చెబుతున్నారని విమర్శించారు. తమ నివేదికను దృష్టిలో పెట్టుకునే మేడిగడ్డ నిర్మించినట్లు నిపుణులు అఫిడవిట్ ఇచ్చారని తెలిపారు. సీఎం చిల్లర రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. చిల్లర రాజకీయాల కోసం రైతులు, రాష్ట్ర ప్రయోజనాలు పక్కనపెట్టడం సరైనదేనా? నిలదీశారు. వ్యాప్కోస్‌ను చెఫ్‌తో పోలుస్తూ రేవంత్ రెడ్డి మాట్లాడారని, చేవెళ్ల-ప్రాణహిత ప్రాజెక్టు కోసం వ్యాప్కోస్‌ను తెచ్చిందే కాంగ్రెస్ ప్రభుత్వమేనని, చేవెళ్ల-ప్రాణహితకు వ్యతిరేకంగా లేఖలు వచ్చాయని, ప్రత్యామ్నాయం చూపాలని వ్యాప్కోస్‌ను కోరామని అన్నారు. నేడు రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కూడా వ్యాప్కోస్‌కే పనులు అప్పగించిందని, రేవంత్ రెడ్డి పనులు అప్పగిస్తే కరెక్టు మేం చేస్తే తప్పా? అని ప్రశ్నించారు. "తుమ్మిడిహట్టి వద్ద 160 టీఎంసీలు లేవని సీడబ్ల్యూసీ నివేదిక ఇచ్చింది. మేడిగడ్డ వద్ద 240 టీఎంసీలు వాడుకోవచ్చని నివేదికలో పేర్కొంది. 160 టీఎంసీలు లేని దగ్గర ప్రాజెక్టు కట్టాలా? 240 టీఎంసీలు ఉండే దగ్గర ప్రాజెక్టు మేడిగడ్డ బ్యారేజీ నిర్మించాం. ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు నీటి నిల్వ సామర్థ్యం 16 టీఎంసీలు. కాళేశ్వరం ప్రాజెక్టులో నీటి నిల్వ సామర్థ్యం 141 టీఎంసీలు. కొడంగల్-నారాయణపేట ప్రాజెక్టు అంచనా రూ.1,400 కోట్ల నుంచి రూ.4 వేల కోట్లకు పెంచారు" - హరీశ్‌రావు, మాజీ మంత్రిమోటార్లు ఇప్పుడు ఆన్ చేసినా నీళ్లు వస్తాయి :తప్ప వాస్తవం లేదని వివరించారు.

# కర్ణాటక, ఏపీ రాష్ట్రాల అక్రమ ప్రాజెక్టులు వెంటనే ఆపాలి

**మహబూబ్‌నగర్ :** కర్ణాటకలోని రాజోలి బండ డైవర్షన్ స్కీమ్ ను బీఆర్ఎస్ నాయకులు బుధ వారం పరిశీలించారు. మాజీ మంత్రులు డా. సి.లక్ష్మారెడ్డి ,శ్రీనివాస్ గౌడ్ , ఉమ్మడి జిల్లా మాజీ ఎమ్మెల్యేలు అంజయ్య యాదవ్, నరేం దర్ రెడ్డి, జైపాల్ యాదవ్, ఎమ్మెల్సీ నవీన్ కు మార్ రెడ్డి, పార్టీ ప్రధాన కార్యదర్శి ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్, ఇతర నాయకులు రాజోలి బండను సందర్శించిన వారిలో ఉన్నారు.ఆ ర్డీఎస్ వద్ద కర్ణాటక, ఏపీ రాష్ట్రాలు తుంగభద్ర జలాల దోపిడీకి చేపట్టిన అక్రమ ప్రాజెక్టులు ) వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర నీటి వాటా కోల్పోతుంటే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రైట్ కెనాల్ కట్టడానికి ప్రయత్నం చేసిందని ఆరోపించారు. గతంలో ఆర్డీఎస్ రైతుల కష్టాలు కేసీఆర్ పాదయాత్ర ద్వారా తెలుసుకున్నారని, వారికి ఇచ్చిన మాట ప్రకారం తుమిళ్ల లిఫ్ట్ పూర్తి చేశారని పేర్కొన్నారు.తుంగభద్ర జలాల దోపిడీతో ఆర్డీఎస్ ఆయకట్టు ఎడారిగా మారుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. సీఎం సొంత జిల్లాకే మొదటగా అన్యాయం జరిగే



అవకాశం ఉందని అన్నారు. కొడంగల్‌కు ఎన్‌వోసి కోసం ఏపీ, కర్ణాటక మిగతా ప్రాజెక్టులకు రేవంత్ ఎన్‌వోసీ ఇచ్చినట్లు సమాచారం తమకు ఉందని వెల్లడించారు. కొడంగల్ లిఫ్ట్ అనేది అనవసరమైన ప్రాజెక్ట్ అని పేర్కొన్నారు. పనికి రాని ప్రాజెక్ట్ కోసం తెలంగాణ హక్కులను కోల్పోతున్నామని తెలిపారు.శ్రీశైలం వరకు నీళ్లు వచ్చే పరిస్థితి లేదని స్పష్టం చేశారు. ప్రభుత్వం కండ్లు మూసుకొని కూర్చుందని,మంత్రుల బృందం ఒకసారి వచ్చి చూడాలని, మహబూబ్ నగర్ హక్కులు కాపాడాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో తెలంగాణ హక్కుల కోసం పోరాడుతూనే ఉంటామని వివరించారు.


# బాన్సువాడ బాలికల హాస్టల్‌లో విద్యార్థిని ఆత్మహత్య



**కామారెడ్డి :** జిల్లాలోని బాన్సువాడ ఎస్సీ బాలికల హాస్టల్‌లో విద్యార్థిని ఆత్మహత్య కలకలం రేపుతుంది. హాస్టల్ గదిలో ఇంటర్ విద్యార్థిని అమృత ఫ్యాన్‌కు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది. మద్నూర్ మండలం లక్ష్మాపూర్ గ్రామానికి చెందిన అమృత హాస్టల్‌లో ఉంటూ ఇంటర్ బైపీసీ ఫస్ట్ ఇయర్ చదువుతుంది.జ్వరం ఉందని కాలేజీకి వెళ్లకుండా ఉదయం హాస్టల్‌లోనే ఉండిపోయింది. విద్యార్థినిలు అమృత ఆత్మహత్య విషయాన్ని హాస్టల్ సిబ్బందికి సమాచారం అందజేశారు. దీంతో వారు పోలీసులకు, విద్యార్థిని కుటుంబ సభ్యులకు వివరించారు. కుటుంబ సభ్యులు హాస్టల్‌కు చేరుకుని ఆందోళన నిర్వహించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# గందరగోళంగా సర్! ఎన్యూమరేషన్ ఫారాల్లో అన్నీ తప్పులే

**హైదరాబాద్ :** సాధారణ, మున్సిపాలిటీ ఎన్నికల్లో తప్పుల తడకగా ఉన్న ఓటర్ల జాబితా మాదిరిగా ఎన్యూ మరేషన్ ఫారాలు కూడా అలానే మారడంతో ఓటర్లు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే ఒకే కుటుంబ సభ్యుల్లోని ఓటర్లు వేర్వేరు బూత్‌లలో ఉంటుండగా తాజాగా పేర్లు ఒకరివి, ఫొటో మరొకరివి ప్రచురితం కావడంతో ఓటర్లు అయోమయానికి గురవుతున్నారు. మరోవైపు డబుల్? ఓటర్లు, చనిపోయిన ఓటర్లు, ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతం ఓటర్లకు సంబంధించిన ఎన్యూమరేషన్? ఫారాలు బీఎల్వోల దగ్గర ఉన్నాయి. ఆ ఓటరు ఓ కాలనీలో ఉండగా మరో ?కాలనీ బూత్?లో ఎన్యూమరేషన్? ఫారం ఉంది. అలాంటి ఓటర్లు



ఎన్యూమరేషన్ ఫారాలు ఎక్కడ ఉన్నాయో తెలియని గందరగోళం నెలకొంటుంది. కరీంనగర్ నగరంలో మంకమ్మతోటలో పంపిణీ చేసిన ఎన్యూమరేషన్ ఫారంలో పేరు మహిళది ఉండగా ఫొటో వద్ద మాత్రం పురుషుడిది ప్రచురితమైంది. అయితే వాస్తవంగా ఓటరు గుర్తింపుకార్డు ఆధారంగా ఈ ఫారాలు రావాల్సి ఉండగా ఇందులోనూ ఫొటోలు తారుమారు ఎలా అవుతాయనది ప్రశ్నల్లానే మిగిలిపోతున్నాయి.బీఎల్వోలకు దొరకని ఓటర్లు : ఇక్కడ బూత్‌స్థాయిలో ఉన్న ఓటర్లకు సంబంధించిన ఎన్యూమరేషన్ ఫారాల చిరునామాలు దొరక్కపోవడంతో బీఎల్వోలు ఇబ్బందులు పడుతున్నారు. బూత్‌లకు, ఇంటి నంబర్లకు తేడా ఉండటంతో వాటన్నింటినీ ఎలా పంపిణీ చేయాలని తలలు పట్టుకుంటున్నారు. బీఎల్వోల వెంట బీఎల్ఏలు ఉంటే తప్ప సక్రమంగా పంపిణీ చేయడం సాధ్యం కావడం లేదనే అభిప్రాయముంది. చాలా చోట్ల రాజకీయ పార్టీలు నియమించుకున్న బూత్? లెవల్? ఏజెంట్లు క్షేత్రస్థాయిలో పని చేయడం లేదనే ఆరోపణలు ఉన్నాయి.

# ఎన్ని కుట్రలు పన్నినా అనుకున్న సమయానికే అమరావతి పూర్తి



**అమరావతి, జులై 8:** అమరావతి నిర్మాణ పనుల పురోగతిపై కాంట్రాక్ట్ సంస్థల ప్రతినిధులతో మంత్రి నారాయణ బుధవారం) సమీక్ష నిర్వహించారు. నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ భవనాలు, రోడ్లు, ఎల్పీఎస్ లే అవుట్ పనుల పురోగతిపై చర్చించారు. ప్రాజెక్టుల వారీగా పనులు ఎంత మేరకు పూర్తయ్యాయనే దానిపై కాంట్రాక్ట్ సంస్థలను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. మాజీ సీఎం జగన్ 'మావిగన్' రాజకీయ ఎత్తుగడను నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరని అన్నారు. మావిగన్ అంటే ఏ బస్సెక్కాలంటూ ప్రజలు నవ్వుకుంటున్నారని తెలిపారు. ప్రజలకు పరిపాలన సులభతరం చేసేందుకు అన్ని వ్యవస్థలను ఓ చోటకు తీసుకొస్తే... అవగాహన లేకుండా మావిగన్ అంటూ మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఎవరెన్ని కుట్రలు పన్నినా అనుకున్న సమయానికి అమరావతి తొలిదశ పనులు పూర్తవుతాయని స్పష్టం చేశారు.అమరావతి నిర్మాణాలపై గొడ్డలి పార్టీ పోలికలు పొంతన లేనివని మంత్రి మండిపడ్డారు. ఐకానిక్ భవనాలతో సాధారణ భవన నిర్మాణాల ఖర్చును పోల్చుతూ ప్రజల్ని తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. మావిగన్ జం అమరావతితో ఎన్నికలకు వెళ్తానంటున్న జగన్ మాటలకు వైసీపీ నేతలే ఛీ కొడుతున్నారన్నారు. దోమలు లేని నగరంగా అమరావతిని అభివృద్ధి చేసేందుకు భూగర్భ వ్యవస్థకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని వివరించారు. అమరావతిలో ఎమ్మెల్యే క్వార్టర్స్ పూర్తైనట్లు తెలిపారు. ఈ నెలాఖరుకు ఎమ్మెల్సీ, ఏఐఎస్ టవర్లు పూర్తవుతాయన్నారు. పూర్తైన భవనాలను జీఏడీకి అప్పగిస్తున్నామని.. వారి నిబంధనలకు తగ్గట్టుగా కేటాయింపులు జరుగుతాయని వెల్లడించారు. షెడ్యూల్ ప్రకారం నిర్మాణాలు జరుగుతున్నాయని మంత్రి నారాయణ పేర్కొన్నారు. ఈ సమావేశానికి అమరావతి డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్పర్సన్ లక్ష్మీ పార్థసారథి, ఇంజినీర్ ఇన్ చీఫ్ గోపాలకృష్ణా రెడ్డి, ఇంజినీర్లు హాజరయ్యారు.

# సెర్చ్ ఆపరేషన్ ముగిసింది - బాధిత కుటుంబాల్లో తీరని వేదనను మిగిల్చింది


**విశాఖ జిల్లా:** విశాఖ తీరంలో సముద్రంలో గల్లంతైన మత్స్యకారుల ఘటన తీవ్ర విషాదాన్ని నింపింది. తమ వారు తిరిగొస్తారని వేయి కళ్లతో ఎదురుచూసిన వారికి కన్నీరే మిగిలింది! గత నాలుగు రోజులుగా సాగిన ఇండియన్ నేవీ, కోస్ట్ గార్డ్ సంయుక్త రెస్క్యూ ఆపరేషన్ ముగిసింది. 72 గంటలపాటు కొనసాగిన సెర్చ్ ఆపరేషన్‌ను ఇక ప్రయోజనం లేదని భావించి అధికారులు నిలిపివేశారు. అయితే బాధిత కుటుంబాల అభ్యర్థన మేరకు కోస్ట్‌గార్డ్ సహాయక చర్యలను బుధవారం మధ్యాహ్నం 12 గంటల వరకు పొడిగించారు. అయినా దురదృష్టవశాత్తూ తప్పిపోయిన ఆరుగురు జాలర్ల ఆచూకీ మాత్రం లభించలేదు.దీంతో సెర్చ్ ఆపరేషన్ ముగిసిందని ఇవాళ అధికారులు ప్రకటించారు. మృతదేహాలు ఒడ్డుకు కొట్టుకు వచ్చాయా అన్న కోణంలో తీర ప్రాంతంలో తనిఖీ చేయాలని గస్తీదళాలకు ఆదేశాలిచ్చారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం 72 గంటల గాలింపు పూర్తవగానే తక్షణ సాయం, పునరావాస చర్యలుంటాయి. మరోవైపు రూ.5 లక్షల చొప్పున గ్రూప్ యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ స్కీంకు అవసరమైన పత్రాలను మత్స్యశాఖ



సిద్ధం చేస్తోంది.జులై 1న విశాఖ ఫిషింగ్ హార్బర్ నుంచి ఏడుగురు మత్స్యకారులు సముద్రంలోకి వేటకు వెళ్లారు. అయితే బంగాళాఖాతంలో ఏర్పడిన వాతావరణ మార్పులు, ప్రతికూల పరిస్థితుల కారణంగా జులై 4న వీరు ప్రయాణిస్తున్న బోటు ప్రమాదానికి గురై సముద్రంలో మునిగిపోయి ంది. ఈ ఘటనలో కారి చిన్న సురక్షితంగా బయటపడగా, మిగిలిన ఆరుగురు జాలర్లు సముద్ర గర్భంలో గల్లంతయ్యారు. గాలింపు చర్యలు ముగిసినట్లు ప్రకటించడంతో మత్స్య కార గ్రామాల్లో తీరని ఆవేదన నెలకొంది.తమ వారు క్షేమంగా తిరిగి వస్తారని వెయ్యి కళ్లతో ఎదురుచూసిన గంగపుత్రుల కుటుంబాలు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నాయి. వారిని ఓదార్చడం ఎవరి తరం కావడం లేదు. ఇంటి పెద్దల వస్తారని వెయ్యి కళ్లతో ఎదురుచూసిన ఆచూకీ లభించక పోవడంతో కుటుంబాన్ని ఎలా నెట్టుకురావాలంటూ హృదయవిదారకంగా రోదిస్తున్నారు. కడసారి చూపులకు కూడా నోచుకోలేకపోయామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ దృశ్యాలు స్థానికులను కంటతడి పెట్టిస్తున్నాయి. ఈ ఘోర ప్రమాదంపై రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించింది. బాధితుల కుటుంబాలను ఆదుకునేందుకు యుద్ధప్రాతిపది కన చర్యలు చేపట్టింది. గల్లంతైన ఒక్కో మత్స్యకారుడి కుటుంబానికి తక్షణ సహాయం కింద రూ.10 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందించాలని మంత్రి అచ్చెన్నాయుడు విశాఖ జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్‌ను ఆదేశించారు. బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని అచ్చెన్నాయుడు భరోసా ఇచ్చారు.మరోవైపు బాధిత మత్స్యకార కుటుంబాలను పరామర్శించేందుకు మత్స్యశాఖ మంత్రి కొల్లు రవీంద్ర ఇవాళ విశాఖ చేరుకున్నారు. ప్రమాద తీవ్రతను, బాధితుల దీనస్థితిని స్వయంగా పరిశీలించనున్న ఆయన, ప్రభుత్వం తరపున ఆయా కుటుంబాలకు భరోసా ఇవ్వనున్నారు. కాగా ప్రమాద తీవ్రత దృష్ట్యా ప్రభుత్వం నుంచి బాధిత కుటుంబాలకు మరింత పరిహారం అందే అవకాశం ఉందని అధికారిక వర్గాలు చెబుతున్నాయి.

# ఉగ్రలింకుల కేసు - విజయవాడలో మరోసారి ఎన్ఐఏ సోదాలు

**విజయవాడ:** ఆన్‌లైన్ టెర్రర్ రాడికలైజేషన్ నెట్‌వర్క్ కేసులో జాతీయ దర్యాప్తు సంస్థ విచారణ వేగ వంతం చేసింది. తెల్లవారుజాము నుంచి విజయవాడలోని వించిపేట పరిసర ప్రాంతాల్లో ఎన్ఐఏ ముమ్మర సోదాలు జరుపుతోంది. ఈ ఏడాది మార్చి నెలలో విజయవాడలో అరెస్టైన ముగ్గురు ప్రధాన నిందితులకు ఎవరెవరితో సంబందాలున్నాయో తెలుసుకునేందుకు సోదాలు చేస్తున్నారు. నిందితుల ఇళ్లు గతంలో వారు సంచరించిన ప్రాంతాలలో డిజిటల్ ఆధారాలు, కమ్యూనికేషన్ డివైజ్?లు, ఆర్థిక లావాదేవీల పత్రాలను సేకరణపై దర్యాప్తు అధికారులు దృష్టి సారించారు. వించిపేట ప్రాంతంలో ఉగ్రవాద అనుమానితుల ఇళ్లలో సోదాలు నిర్వహించడం వరుసగా ఇది మూడోసారిఉగ్రవాద కార్యకలాపాలకు ప్రణాళికలు: విజయవాడ వించిపేటకు చెందిన బైక్ డ్రైవర్ మహమ్మద్ రహ్మతుల్లా షరీఫ్ సోషల్ మీడియా వేదికల ద్వారా జిహాదీ కంటెంట్‌ను ప్రచారం చేస్తున్నట్లు గుర్తించి



విజయవాడ టూ టౌన్ పోలీసులు ఈ ఏడాది మార్చి 22న అరెస్ట్ చేశారు. విచారణలో భవానిపురానికి చెందిన మహమ్మద్ డానిష్, మహంతిపురానికి చెందిన మీర్జా సోహైల్ బేగ్‌లతో కలిసి వీరు ఉగ్రవాద కార్యకలాపాలకు ప్రణాళికలు వేస్తున్నట్లు తేలింది. ఈ నెట్‌వర్క్‌పరిధి ఇతర రాష్ట్రాలకు కూడా విస్తరించి ఉండటంతో, కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు మే 13, ఎన్?ఐఏ విచారణ ప్రారంభించింది. విచారణ వేగవంతం: ఈ ముఠాకు కేవలం ఆంధ్రప్రదేశ్ మాత్రమే కాకుండా తెలంగాణ, మహారాష్ట్ర, దిల్లీ, కర్ణాటక, పశ్చిమ బెంగాల్, బిహార్, రాజస్థాన్ వంటి రాష్ట్రాల్లోని మొత్తం 13 మంది నిందితులతో సంబంధాలు ఉన్నట్లు స్పష్టమైంది. ఈ కేసులో హైదరాబాద్‌కు చెందిన సయ్యద్? బేగం సహా ఇప్పటివరకు మొత్తం 12 మందిని నిందితులను అరెస్ట్ చేశారు. నిందితులంతా రాజమహేం ద్రవరం సెంట్రల్ జైలులో రిమాండ్‌లో ఉన్నారు. కోర్టు అనుమతితో నిందితులను కస్టడీలోకి తీసుకున్న అధికారులు విచారణను మరింత వేగవంతం చేశారు.నిందితులంతా 'అల్ మాలిక్ యూత్ ఇస్లామిక్ కమిటీ' - - పేరుతో సోషల్ మీడియా గ్రూపులను సృష్టించి, యువతను ఆకర్షించేందుకు , వంటి నిషేధిత ఉగ్రవాద సంస్థల జిహాదీ వీడియోలను ప్రచారం చేసినట్లు గుర్తించింది. ప్రధాన నిందితుడు టెలిగ్రామ్, ఇన్‌స్టాగ్రామ్ ద్వారా అల్-హకీమ్ శుకూర్ అనే విదేశీ హ్యాండ్లర్‌తో నిరంతరం కమ్యూనికేషన్‌లో ఉన్నట్లు, ఆన్‌లైన్‌లో పేలుడు పదార్థాల తయారీకి సంబంధించిన సమాచారాన్ని శోధించినట్లు డిజిటల్ ఆధారాలు లభించాయి.దేశద్రోహం: ప్రస్తుతం అరెస్టు అయిన నిందితులంతా రాజమహేంద్రవరం సెంట్రల్ జైలులో రిమాండ్‌లో ఉన్నారు. కోర్టు అనుమతితో నిందితులను కస్టడీలోకి తీసుకున్న ఎన్ఐఏ అధికారులు, వారి అంతర్జాతీయ లింకులు, ఉగ్ర నిధుల లభ్యతపై విచారణను మరింత వేగవంతం చేశారు. నిందితులపై చట్టవ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం ేశద్రోహం కింద కఠిన చర్యలు కొనసాగుతాయని అధికారులు వివరించారు.

# హిందుత్వ మూలాలను దెబ్బతీసేలా జగన్ వ్యాఖ్యలు

**విజయవాడ, జులై 8:**

సానుకూల వాతావరణం ఉన్నప్పుడు లబ్ధి పొందాలని ప్రతిపక్షాలు చూస్తున్నాయని మంత్రి సత్యకుమార్ యాదవ్ విమర్శించారు. కులమత విద్వేషాలు పెంచేలా చేస్తున్నారని మండిపడ్డారు. (బుధవారం) మీడియాతో మాట్లాడుతూ.. చట్ట పరిధిలో మత విద్వేషా లు రేకెత్తిస్తున్న వారిపై చర్యలు తప్పవ న్నారు. పక్క రాష్ట్రాల నుంచి వీడియో మెసేజ్ లు పంపుతూ విద్వేషాలు రేకిస్తున్నారని ఆరోపిం చారు. హిందుత్వ మూలాలు దెబ్బతీసేలా కుట్ర పూరితంగా జగన్ మాట్లాడారంటూ విరుచుకు పడ్డారు. విద్వేషాలకు ఊతమిచ్చేలా నటుడు ప్రకాశ్ రాజ్ వ్యాఖ్యలున్నాయన్నారు.జగన్ హయాంలో మూడు ప్రాంతాలనూ అభివృద్ధి చేయలేదని మంత్రి విమర్శించారు. మావిగన్ అనే అసంబద్ధమైన వాదన తీసుకొచ్చారన్నారు.



పొంతన లేకుండా మాట్లాడుతున్న మాటలను ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. స్థానిక ఎన్నికల కోసం ప్రత్యేక ఆలోచనలు జరుగుతున్నాయని. స్థానిక ఎన్నికల్లో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో అభివృద్ధిపై ముందుకెళతామని చెప్పారు. త్వరలోనే స్థానిక ఎన్నికల్లో ఎవరు.. ఎక్కడ పోటీ చేయాలనే దానిపై పార్టీ అధినాయకత్వాలు నిర్ణయిస్తాయని మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు.

# మత విద్వేషాలను ప్రోత్సహిస్తున్నారు.

**అమరావతి, జులై 8 :**



భారతీయులు, హిందువుల మనోభావాలు దెబ్బతీసేలా వ్యాఖ్యలు చేస్తున్న వారిని గొడ్డలి పార్టీ సమర్థించడం భారత రాజ్యాంగానికి తూట్లు పొడవడమేనని ఏపీ దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యాన్ని కించపరుస్తూ రాజ్యాంగానికి పెడర్థాలు తీసి ప్రజల మనోభవాలను దెబ్బతీస్తున్నారని ధ్వజమెత్తారు. సమాజాన్ని తమవైపు తిప్పుకోవడానికి మత విద్వేషాలు రెచ్చగొడతారా అని మంత్రి ఆనం ప్రశ్నించారు. ఒక వ్యక్తి రావణ్ పేరుతో హిందువుల మనోభవాలను దెబ్బ తీసే ప్రయత్నం చేస్తూ పీఠాధిపతులను కూడా విమర్శించే స్థాయికి జగన్ అండ్ కో వెళ్లిపోయారని మండిపడ్డారు. ఇలాంటి వాటిని ప్రోత్సహించాలని రాజారెడ్డి రాజ్యాంగంలో రాసుకున్నారా అని ప్రశ్నించారు. సామాన్యుల మనుగడను దెబ్బతీసే ప్రయత్నాన్ని ప్రోత్సహిస్తున్న జగన్ రెడ్డి వెంటనే సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.స్వేచ్ఛను పరిరక్షించే హక్కులను రాజ్యాంగం కల్పించింది..ఆర్టికల్ 19(1ఏ) భావస్వేచ్ఛను ప్రతి ఒక్కరికీ కల్పించినట్లే... మత విశ్వాసాలను, స్వేచ్ఛను పరిరక్షించే హక్కులను రాజ్యాంగం కల్పించిందని మంత్రి ఆనం తెలిపారు. రాజ్యాంగం ఇవ్వని భావ ప్రకటన స్వేచ్ఛ తమకుందని చెప్పుకుంటూ అనేక వర్గాలను, మతాలను వేరు చేయాలని జోసఫ్ రావణ్ అనే వ్యక్తి ద్వారా జగనే చేయిస్తున్నారని ఆరోపించారు. మతాలను అగౌరవపరచమని ఏ రాజ్యాంగం చెప్పిందో జగన్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఇలాంటి వారిపై చట్టాలు తన పని తాను చేసుకోవాల్సి ఉందని మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి పేర్కొన్నారు.

# ఎల్‌నినో వేళ రైతులకు గుడ్‌న్యూస్ పట్టిసీమ నుంచి కృష్ణా డెల్టాకు నీరు

**కృష్ణా:**ఎల్‌నినో ప్రభావంతో సాగు ఆశలు సన్నగిల్లి దిగాలు పడిన కృష్ణాడెల్టా రైతులకు, ప్రభుత్వం తీపి కబురు అందించింది. పట్టిసీమ ఎత్తిపోతల ద్వారా పోలవరం కుడికాలువకు సాగునీరు విడుదల చేసింది. జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, పట్టిసీమ వద్ద పూజలు చేసి పంపులు ఆన్ చేశారు.ఈ సందర్భంగా మంత్రి నిమ్మల మాట్లాడుతూ, పట్టిసీమ ద్వారా గోదావరి జలాలను, కృష్ణా జలాలతో అనుస ంధానం చేసి నదుల అనుసంధానానికి ముఖ్య మంత్రి చంద్రబాబు శ్రీకారం చుట్టారని అన్నారు. 2014-19లో రూ.1300 కోట్లతో నిర్మించిన పట్టిసీమ, నేడు రూ.50 వేల కోట్ల ఆదాయం సృష్టించిందన్నారు. ఎత్తిపోతల పథకాన్ని గొడ్డలి పార్టీ వట్టిసీమ అని విమర్శిం చిందని, ఇప్పుడు అదే పథకం ద్వారా ఇప్పటివరకు 450 టీఎంసీలు తరలించామని, దీనికి జగన్ ఏం సమాధానం చెబుతారని నిలదీశారు.ఎల్?నినో వేళ రైతులకు నీటిని ఒడిసిపట్టి కృష్ణా డెల్టాకు :



దూరదృష్టి, ముందుచూపు, నిర్మాణాత్మక ఆలోచన కలిగిన నాయకుడు ఉంటే ప్రజలకు ఏవిధంగా మేలు జరుగుతుందో పట్టిసీమే ఉదాహరణ అని పేర్కొన్నారు. పాలనా అనుభవం లేకపోవడం, విధ్వంసపు ఆలోచనలు, ముందుచూపు లేకపోవడం వల్లే జగన్ పట్టిసీమ వైపు కన్నెత్తి చూడలేదని విమర్శించారు. కర్ణాటకలో ఆలమట్టి నుంచి నాగార్జునసాగర్ వరకు పాజెక్టులు డెడ్‌స్టోరేజీలో ఉన్నాయని, గోదావరికి ఎగువ నుంచి వస్తున్న నీరు సముద్రంలోకి పోకుండా ఒడిసిపట్టుకుని కృష్ణా డెల్టాకు తరలిస్తున్నామన్నారు. కార్యక్రమంలో పోలవరం, కొవ్వూరు, గోపాలపురం ఎమ్మెల్యేలు సిరి బాలరాజు, ముప్పిడి వెంకటేశ్వరరావు, మద్దిపాటి ధర్మరాజు, కలెక్టర్ వెట్రిసెల్వి తదిరు తుల పాల్గొన్నారు."ఆల్మట్టి నుంచి ప్రకాశం బ్యారేజీ వరకు ఉన్న కృష్ణానదిలో ఈ ఏడాది మొదటిసారి పట్టిసీమ నుంచి నీరు వస్తుంది. దీనికి కారణం ముఖ్యమంత్రి చంద్రబాబు విజన్. ఇప్పటివరకు 450 టీఎంసీలు తరలించాం. గోదావరికి ఎగువ నుంచి వస్తున్న నీరు సముద్రంలోకి పోకుండా ఒడిసిపట్టుకుని కృష్ణా డెల్టాకు తరలిస్తున్నాం. ఈ ఏడాది వర్షభావం తక్కువగా నమోదు కావటం వల్ల, రైతులు కూడా తక్కువ నీటిని ఉపయోగించే పంటలకు ప్రాధాన్యత ఇవ్వాలి." - నిమ్మల రామానాయుడు, జలవనరుల శాఖ మంత్రప్రయోజనం: శ్రీశైలం నుంచి కృష్ణా నదికి వరద వచ్చే వరకు ముందుగానే ఒడిసిపట్టి డెల్టాకు తరలిస్తారు. ఈ నీటి విడుదల ద్వారా కృష్ణా డెల్టా రైతులకు మొదటి ప్రాధాన్యతగా సాగునీరు అందనుంది. ఈ పట్టిసీమ ఎత్తిపోతల ద్వారా కృష్ణా డెల్టా తూర్పు, పశ్చిమ కాలువల కింద ఉన్న దాదాపు 13 లక్షల ఎకరాలకు సాగునీరు మరియు తాగునీరు అందుతుంది.

# పోలవరం కొత్త డయాఫ్రం వాల్ నాణ్యత భేష్

**పోలవరం:**పోలవరం ప్రాజెక్టులో నిర్మించిన కొత్త డయా ఫ్రం వాల్ భేష్ అని విదేశీ నిపుణుల బృందం స్పష్టం చేసింది. తాము చేసిన పరీక్షల ఫలితా లన్నీ బాగున్నాయని ఏడో పర్యటన అనంతరం కేంద్ర జల్‌శక్తి శాఖ, జఔజలకు సమర్పించిన ప్రాథమిక నివేదికలో బృందం పేర్కొంది. అయితే తుది నివేదిక ఇంకా రావాల్సి ఉంది. పోలవరం ప్రాజెక్టులో కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్మించిన కొత్త డయాఫ్రం వాల్ నాణ్యత భేషుగ్గా ఉందని విదేశీ నిపుణుల బృందం తన ప్రాథమిక నివేదికలో పేర్కొంది. పరీక్షల ఫలితాలన్నీ నిర్దేశిత ప్రమాణాలను అందుకున్నాయని, కొన్ని పరీక్షల ఫలితాలు ప్రమాణాలను మించి ఉన్నాయని తెలిపింది. వాల్‌ను నిర్మించిన బావర్ సంస్థ అందించిన సీఐఎస్ డేటా ఆధారంగా ప్యానెళ్ల మధ్య అతికింపు తదితరాలు నిర్దేశించిన పరిమితుల్లోనే ఉన్నట్లు 3డీ నమూనా పరిశీలనలో నిర్ధారణ అయిందని వెల్లడించింది.



గతంలో ఆరుసార్లు ఆ బృందం వచ్చి పనులను పరిశీలించింది. బృంద సభ్యుడు హించ్‌బెర్గర్ మేలో మరోసారి మూడు రోజుల పాటు పోలవరంలో పర్యటించారు. పనులను పరిశీలించారు. తర్వాత దిల్లీలో కేంద్ర జలశక్తి, కేంద్ర జలసంఘం నిపుణులతో ఆయన సమావేశమయ్యారు. పరిశీలనలు, నాణ్యత నియంత్రణ పరీక్షల ఫలితాల ఆధారంగా ప్రాథమిక నివేదికను సమర్పించా రు. తుది నివేదిక రావాల్సి ఉంది.అన్ని రకాల పరీక్షల ఫలితాలూ సానుకూలంగా : ప్రాథమిక నివేదికలో పలు అంశాలను పేర్కొన్నారు. కొత్త డయాఫ్రం వాల్‌ను 1,372.6 మీటర్ల పొడవున 365 ప్యానెళ్లతో నిర్మించారని ప్యానెళ్ల సగటు లోతు 51 మీటర్లు. గరిష్ఠ లోతు 97.6 మీటర్లుగా ఉందని నివేదికలో తెలిపారు. 2025 జనవరి 18న పనులు ప్రారంభించి 2026 ఏప్రిల్ 2 నాటికి పూర్తి చేశారన్న నిపుణుల బృందం 7,311 యూసీఎస్, సీసీఎస్ పరీక్షలు నిర్వహించారని తెలిపింది. యూసీఎస్ అంటే వాల్ అడ్డంగా ఎంత ఒత్తిడిని తట్టుకోగలదు? అని పరీక్షించడం. డయాఫ్రం వాల్‌పై వేల టన్నుల మట్టి, నీటి ఒత్తిడి ఉంటుంది. పైనుంచి ముఖ్యం. సీసీఎస్ అంటే నాలుగు వైపులా ఒత్తిడి ఉంటే ఏమేరకు తట్టుకోగలదని నిర్ధారించే పరీక్ష. నీటిని డయాఫ్రం వాల్ ఎంతవరకు అడ్డుకుంటుందనే అంశాన్ని తేల్చేందుకు 841 పెర్మబిలిటీ పరీక్షలు, కాంక్రీటు తీరును తెలిపే స్లంప్ పరీక్షలు 23,607 చేశారని బృందం పేర్కొంది. అన్ని రకాల పరీక్షల ఫలితాలూ సానుకూలంగా ఉన్నాయంది.

# గల్లంతైన మత్స్యకారుల కుటుంబాలకు రూ.10 లక్షల పరిహారం

**విశాఖపట్నం, జులై 8:**




విశాఖ సముద్రంలో గల్లంతైన మత్స్యకారుల కుటుంబాలకు ప్రభుత్వం నష్టపరిహారం అందించింది. తక్షణ సహాయం కింద ఒక్కొక్కరికీ రూ.10 లక్షల చొప్పున పరిహారం ఇచ్చింది. బుధవారం మృతుల కుటుంబాలకు మంత్రి కొల్లు రవీంద్ర చెక్కులను అందజేశారు. కేంద్ర ప్రభుత్వం ఇన్సూరెన్స్ ఐదు లక్షలు, ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఐదు లక్షలను అందజేశారు. గల్లంతైన మత్స్యకారుల కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని మంత్రి తెలిపారు.దేశంలోనే మొదటిసారిగా ప్రభుత్వం తక్షణ సహాయం కింద రూ.10 లక్షలు మత్స్యకారుల కుటుంబాలకు అందించినట్లు మంత్రి చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో కూడా మత్స్యకారులకు ఇవ్వాల్సిన 63 క్లెయిమ్స్ పెండింగ్‌లో పెట్టారన్నారు. రూ.3.15 కోట్లను కూడా ఈరోజు క్లియర్ చేశామన్నారు. బాధితులకు ప్రభుత్వం అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తుందని భరోసా ఇచ్చారు. గల్లంతైన మత్స్యకారుల కోసం రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన డిపార్ట్మెంట్‌లతో సెర్చింగ్ ఆపరేషన్ కొనసాగుతుందని మంత్రి కొల్లురవీంద్ర పేర్కొన్నారు.

EDITOR PRINTER AND PUBLISHER OWNED BY BILLALPURSARA SHIVA KUMAR, PRINTING AT RIYAZ PRINTING PRESS, S NO 22-8-161, BEHIND NAYAAB HOTEL, CHATTA BAZAR, HYDERABAD, TELANGANA - 500002 AND PUBLISHED FROM H.NO: 2-1-602, TARAKARAMA NAGAR, YELLAMMABANDA, KUKATPALLY, MEDCHEL- MALKAJGIRI DIST, TELANGANA-500 072. PRGI: TGTEL/26/A4985. PHONE NO: +91 8686861338, +91 81215 50907 EMAIL : shivakumarlal@gmail.com